# కరీంనగర్ వార్త


కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 17, మార్చి 2025 | 16 పేజీలు


## వైభవంగా వేంకటేశ్వరుడి తెప్పోత్సవం, డోలోత్సవం



16లో.. కోనేరులో భక్తుల రద్దీ



2లో..

- కృత్రిమ మేదతో బోధన
- పాఠశాలల్లో ల్యాబ్స్ ప్రారంభించిన అధికారులు
- సీ గ్రేడ్ విద్యార్థులు గుర్తింపు
- బోధనను పరిశీలిస్తున్న అధికారులు
- విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంచేందుకు చర్యలు

# సామర్థ్యాల సాధనపై.. ఫోకస్

ప్రభాతవార్త, జగిత్యాల బ్యూరో : నూతన విద్యా విధానం అమ లులో రాష్ట్ర ప్రభుత్వ ము విద్యారంగాన్ని పటిష్టపరిచేందుకు అనేక పథకాలను ప్రవేశపెడుతూ అమలు చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తయారు చేయాలని ఉద్దేశంతో కంప్యూటర్ యుగంలో ప్రభుత్వ విద్యా రంగం కూడా ముందు వరుసలో ఉండాలని కొత్త ఆవిష్కరణలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఇప్పటికే డిజిటల్ తరగతులు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు. కంప్యూటర్ పై అవగాహన కల్పిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల పోటీని తట్టుకునేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి సౌకర్యాలను కల్పించి విద్యార్థుల్లో ఆంగ్ల భాష పట్ల పరిజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు. గత రెండు విద్యా సంవత్సరాలుగా ప్రభుత్వం పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగింది. విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంచేందుకు కూడా పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు మెరుగుపడితే విజ్ఞానవంతులుగా తయారవుతారు. చదవడం, రాయడంలో నైపుణ్యాలు పెంపొందించుకోవాల్సిన అవసరం విద్యార్థులపై ఉంది. అంతేకాకుండా మారుతున్న పరిస్థితులకు విద్యా విధానానికి అనుగుణంగా విద్యారంగంలో మార్పులు తెస్తున్నారు.

## ఘనంగా మల్లన్న బోనాలు..



2లో..



### అరవై వేల బోనాలతో మొక్కులు చెల్లింపు

మెట్ పల్లి, ప్రభాతవార్త:జగిత్యాల జిల్లా మెటుపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో మల్లన్న స్వామి బోనాల జాతర ఉత్సవం ఆదివారం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిక్కిరిసి పోయాయి. భక్తులు ఉపవాస దీక్షలుబూని నియమనిష్టలతో వండిన బోనాలను స్వామి వారికి సమర్పించి,మొక్కులు చెల్లించుకున్నారు.

2లో..



- ఆంధ్రా మూలాలుంటే పేర్లు మార్చేస్తారా?
- తక్షణమే చేసిన తప్పును సరిదిద్దుకోండి
- దేశభక్తులు, ఆర్యవైశ్యులకు క్షమాపణ చెప్పండి
- కాంగ్రెస్ తీరుపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం

# పొట్టిశ్రీరాములు పేరు మార్చాల్సిన అవసరం ఏముంది

కరీంనగర్,ప్రభాతవార్త: పొట్టి శ్రీరాములు పేరిటనున్న తెలుగు విశ్వవిద్యాలయానికి ఆ పేరును తొలగిస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పొట్టిశ్రీరాములు గొప్ప దేశభక్తుడు, గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆర్యవైశ్యుల ఆరాధ్య నేత అని కొనియాడారు. అట్లాంటి గొప్ప నేత పేరును మార్చాల్సిన అవసరం ఏముందని మండిపడ్డారు. "సురవరం ప్రతాపరెడ్డి అంటే మాకు గౌరవముంది. తెలుగు భాష ఉన్నతికి క్రుషి చేశారు. తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు ఆయన పేరును పెట్టుకుంటే అభ్యంతరం లేదు. కానీ పొట్టి శ్రీరాములు తొలగించి అవమానించడం కరెక్ట్ కాదు"అన్నారు.

# సామర్థ్యాల సాధనపై ఫోకస్

మొదటి పేజి తరువాయి..

స్రి గ్రేడ్ విద్యార్థులకు కృత్రిమ మేదతో విద్యాబోధన చేసి వారిలో విద్యాసామర్థ్యాలను మెరుగుపరిచి ఏ, బి గ్రేడ్ లోకి తీసుకొచ్చేందుకు ఈ బోధన తోడ్పడుతుందని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులు చదవడం రాయడంలో పూర్తిస్థాయి సామర్థ్యాలను పెంపొందించుకోవాలని అధికారులు కోరుతున్నారు. నేటి సమాజంలో కంప్యూటర్ ప్రాధాన్యత పెరిగింది. వివిధ శాఖలకు సంబంధించి సమాచారాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ ద్వారా స్వీకరిస్తున్నారు. మెయిల్ ద్వారా సమాచారాలను పంపుతున్నారు. ఈ క్రమంలో కంప్యూటర్ నేర్చుకోవడం విద్యార్థులకు అవసరం. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వము, విద్యాశాఖ అధికారులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అవసరమని భావించి ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించేందుకు భాషా పరిజ్ఞానాన్ని పెంచుకునేందుకుగాను కృత్రిమ మేద తో విద్యా బోధన ఉపయోగపడుతుంది. నూతన విద్యా విధానంతో విద్యారంగంలో అనేక సంస్కరణ లు ప్రవేశ పెడుతున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి తప్ప మూతపడకుండా చూడాలని ఒకవైపు అధికారులు మరోవైపు ప్రభుత్వము పటిష్టమైన చర్యలు తీసుకుంటుంది. మూతపడిన పాఠశాలలను సైతం ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందిస్తుంది. పేద విద్యార్థుల సంక్షేమం దృశ్య ప్రభుత్వ పాఠశాలలను కొనసాగించాలని విద్యార్థులు లేకపోతే చేర్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలు ఉపాధ్యాయులు చేపట్టాలని అధికారులు అంటున్నారు. ప్రతి గ్రామంలో, ఆవాస గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష యం. మధ్యాహ్న భోజనం అమలు మొదలుకొని యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు, ప్రత్యేక తరగతుల నిర్వహణలో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించడం తదితర కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై ప్రభుత్వము దృష్టి సారించింది. ఈ క్రమంలోనే మరో అడుగు ముందుకేసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన నిర్వహిస్తుంది. దశలవారీగా ఈ బోధనను అమలు చేసి విద్యార్థుల్లో పూర్తిస్థాయి సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటుంది. అధికారులు కృత్రిమ మేదతో చేసే బోధనను పరిశీలిస్తున్నారు. పలు సూచనలు ఇస్తున్నారు. ఈ బోధన సత్ఫలితాలు ఇస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# ఘనంగా మల్లన్న బోనాలు..

మొదటి పేజి తరువాయి..





సాయంత్రం ఒకే సారి సుమారు 60 వేలకు పైగా భక్తులు బోనాలను నెత్తిన పెట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేశారు. అనంతరం మల్లన్నకు బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. గొర్రెపిల్లలను, బెల్లంను మల్లన్న స్వామికి కానుకగా సమర్పించారు. ఈ సందర్భంగా శివసత్తుల పూనకాలు, పోతురాజులు, ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. బోనాల అనంతరం రథోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. జాతర ఉత్సవంలో భాగంగా.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, తదితర ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా.. మెటుపల్లి డీఎస్పీ రాములు పర్యవేక్షణలో కోరుట్ల సిఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పొట్టిశ్రీరాములు పేరు మార్చాల్సిన అవసరం ఏముంది





మొదటి పేజి తరువాయి..

ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు స్వయంగా అల్పాహారం అందించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చడంపట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ బండి సంజయ్ కు వినతి పత్రం అందజేశారు. సీపీఐ నాయకులు ప్రతిపాదిస్తే, సీఎం రేవంత్ రెడ్డి తన కులాభిమానంతోనే పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరును ప్రతిపాదించారని వాపోయారు. సీఎం తీరు దేశభక్తులు, స్వాతంత్ర్య సమరయోధులతోపాటు ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే దీనిని అడ్డుకోవాలని, అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించకుండా గవర్నర్ ను కోరాలని అభ్యర్థించారు.

బండి సంజయ్ మాట్లాడుతూ 'పొట్టి శ్రీరాములంటే... ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష ప్రాణాలర్పించిన అమరజీవి మాత్రమే కాదు..గొప్ప దేశభక్తుడన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మంచి ఉద్యోగం, ఆస్తిపాస్తులను వదిలేసుకుని దేశం కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. సత్యాగ్రహ, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 3సార్లు జైలుశిక్ష అనుభవించిండన్నారు. చరఖా వ్యాప్తికి కృషి చేసిండన్నారు. హరిజనోద్యమం కోసం అనేక పోరాటాలు చేసిన నాయకుడు "పొట్టి శ్రీరాములు లాంటోళ్లు నావద్ద 10 మంది ఉంటే చాలు, ఎప్పుడో భారతదేశానికి స్వాతంత్యం తెచ్చేటోడిని"అని మహాత్మాగాంధీ బహిరంగంగానే చెప్పారంటే ఆయన ఎంత గొప్పవాడో అర్థం చేసుకోవాలని తెలిపారు. అట్లాంటి మహనీయుడు పేరును తొలగించి తీరని అవమానం చేయడమేంది?"అని మండిపడ్డారు.

మహనీయులను కాంగ్రెస్ పార్టీకి అవమానించడం అలవాటుగా మారిందన్నారు. "ఆనాడు అంబేద్కర్ ను కూడా అడుగడుగునా అవమానించిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేసిన పొట్టి శ్రీరాములును కూడా పిచ్చివాడిగా ముద్ర వేయాలని చూసిందన్నారు.

"ఆంధ్రా మూలాలున్నాయని పొట్టి శ్రీరాములు పేరును తొలగించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్టీఆర్ పార్క్ కు ఆయన పేరును తొలగించే దమ్ముందా? కాసు బ్రహ్మానందరెడ్డి, నీలం సంజీవరెడ్డి పేరిట ఉన్న పార్కులకు వాళ్ల పేర్లను తొలగించే దమ్ముందా? కోట్ల విజయభాస్కర్ పేరిట ఉన్న స్టేడియంకు ఆ పేరును తొలగించే దమ్ముందా? అంతేందుకు ట్యాంక్ బండ్ పై అనేక మంది ఆంధ్రుల విగ్రహాలున్నాయన్నారు. వాటిని కూడా తొలగిస్తారా?..."అని ప్రశ్నించారు.

"ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుకుని పొట్టిశ్రీరామలు పేరును యధాతథంగా తెలుగు విశ్వవిద్యాలయానికి కొనసాగించాలని డిమాండ్ చేశారు. అట్లాగే ఆర్యవైశ్య సమాజానికి, దేశభక్తులందరికీ సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని కోరుతున్నామని తెలిపారు.

# అంబరాన్ని అంటిన సంబరాలు

జగిత్యాల గీత విద్యాలయం 20052006 ఎస్ ఎస్ సి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

!!సంబరాలలో పూర్వ విద్యార్థులు

!!చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెసుకుంటు ఆనందంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పదవ తరగతి వరకు ఒకే చోట విద్యనభ్యసించిన వారంతా దాదాపు 19 ఏళ్ల అనంతరం ఒకే చోట కలిసి ఒకరి యోగక్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు. 19 సంవస్రాల తరువాత కలిసిన సందర్భంలో పూర్వ విద్యార్థులు ఆనందంలో మునిగిపోయారు తరువాత ఒకరి కి ఒకరి యోగ క్షేమలు తెలుసుకొని సంబరాలు చేసుకున్నారు ఈ సమ్మేళనంలో రాని విద్యార్థులతో వీడియో కాల్స్ లలో మాట్లాడుతూ సంతోష పడ్డారు జగిత్యాల గీతా విద్యాలయం ఉన్నత పాఠశాల లో 2005 2006 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం స్కూల్ లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం అలరించింది. టీచర్లను విద్యార్థులు సంప్రదాయబద్ధంగా మేళా తాళాల, వాయిద్యాల తో డప్పుల చప్పుళ్లతో పుష్పగుచ్చాల ద్వారా సమ్మేళన వేదిక పైకి గౌరవంగా ఆహ్వానించారు. తరువాత వారి యెక్క వివరాలను తెలుపుకుంటు కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నారు విద్యార్థులంతా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆనంద పరవశంతో గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ జ్ఞాపకాలు ఎప్పుడూ మధురస్మృతులే అన్నారు. నాడు మాకు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు వివిధ రంగాలలో స్థిరపడ్డామని అన్నారు. మాకు విద్య బుద్ధులు నేర్పిన గురువులు ఆ కాలంలో మాకు బెత్తం తో బుద్ధులు నేర్పరని ఆ రోజుల్లో ఆ చదువే బాగుండేది అని గుర్తు చేసుకున్నారు నేడు బెత్తాన్ని పక్కకు పెట్టి బట్టి పట్టి చదువుతున్నారు అని ఈ సందర్భంగా అన్నారు నాటి చదువులే బాగున్నాయి గురువు మరియు బెత్తమే మమ్ములను ఈ రోజు ఉన్నత స్థానంలో నిలిపాయి అని విద్యార్థులు అన్నారు అనంతరం విద్యా నేర్పిన గురువుల్ని శాలువలతో ,మేమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఆచార్యులు మాట్లాడుతూ నాడు మా దగ్గర విద్యనభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడడం గర్వంగా భావిస్తున్నామని టీచర్లు అన్నారు. కార్యక్రమంలో టీచర్లు వెంకన్న, సుదర్శన్, అశోక్ రావు, సత్యం, శ్రీనివాస్ పూర్వ విద్యార్థులు దినాకర్ శ్రావణ్ జీవన్, నవీన్ నాగరాజు, ఉషారాణి సారిక పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభివృద్ధి దేశ అభివృద్ధి

మహిళలకు నూతన సంక్షేమ పథకాలు

ప్రతి ఒక మహిళా సద్విని యోగం చేసుకోవాలి

మహిళలను కోటీశ్వరుడు చేయడం సీఎం కేసీఆర్ లక్ష్యం

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వడ్లూరు లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

మహిళా అభివృద్ధి భరత దేశ అభివృద్ధి అని వాస్తవంలో మహిళలు కోటీశ్వరులు కావడమే సీఎం రేవంత్ రెడ్డి లక్షమ్మని ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు... జగిత్యాల జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత గార్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సోదరీమణులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళా సోదరీమణులకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణంను కల్పించడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందంటే అది కేవలం సోనియా గాంధీ గారి వల్లనే అని, ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాలకు రుణాలను ఇచ్చి బస్సులను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.



# ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**గోదావరిఖని, రామగుండంలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం**

గోదావరిఖని, ప్రభాతవార్త:



శాసన సభాపతి గౌరవానికి భంగం కలిగేలా మాట్లాడిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అసెంబ్లీ సభ్యత్వంను శాశ్వతంగా రద్దు చేసి, ఒక దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను అవమానించినందుకు జగదీష్ రెడ్డిపైన వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఏక వచనంతో సంబోధిస్తూ అసెంబ్లీ ఏమైనా మీ సొంతమా అని సభాపతిని అగౌరవపరుస్తూ మాట్లాడినందుకు నిరసనగా గోదావరిఖనిలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో, రామగుండం మసీద్ కార్నర్ వద్ద రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దళిత బిడ్డ స్పీకర్‌గా ఉండటాన్ని బిఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేకపోతుందని. అందుకే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్‌ను టార్గెట్ చేశారని అన్నారు. మొదటి నుండి బిఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీ అని, దళితుల, బడుగు బలహీన వర్గాల హక్కుల కాపాడటం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చెప్పారు. నల్లగొండ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే తన శాసనసభ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో!! కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాత, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, ఎండి.ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్, కొప్పుల శంకర్, గట్ల రమేష్, ధూళికట్ట సతీష్, ఆడేపు రవి, నజీముద్దీన్, గుండేటి శంకర్, నజీమ్, గుంపుల తిరుపతి, మాలం మధు, సాంబమూర్తి, దొంత శ్రీను, కొమ్ము వేణు, పంజా శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్, దొంతల కిరణ్, చొప్పరి శ్రీనివాస్, అల్లి శంకర్, గుమ్మడి రవి, ఇండ్ల ఓదెలు, కనుకుంట్ల అశోక్, మీసాల సతీష్, తోట లక్ష్మణ్, నారాయణ గౌడ్, నంది వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పాసి శ్రీనివాస్ పటేల్, మహమ్మద్ ఉస్మాన్ షరీఫ్, సిరిశెట్టి సతీష్ గౌడ్, ఎండి.అఫ్సర్, కలవని చందు, ఎండి.గౌస్ బాబా, ఈదునూరి వెంకటస్వామి, ఇంజపల్లి ప్రణీత్, పల్లికొండ భూమేష్, ఎండి.అబ్బు, గోగుల సమ్మయ్య తదితరులున్నారు.

# దళిత బిడ్డ స్పీకర్ అవడాన్ని జీర్ణించుకోలేకపోతున్న బిఆర్ఎస్

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ**

**- మాజీ మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, కెటిఆర్ దిష్టిబొమ్మల దగ్ధం**

ముత్తారం, ప్రభాతవార్త.

దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ స్పీకర్ అవడాన్ని బిఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేకపోతుందని, అందుకే స్పీకర్‌ను బిఆర్ఎస్ నాయకులు టార్గెట్ చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. నిండు శాసన సభలో సభ అధిపతి స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను అగౌరవ పరిచే విధంగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో మాజీ మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, కెటిఆర్‌ల దిష్టిబొమ్మలను ఆదివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే దళితుల పక్షపాతని, దళిత హక్కుల కోసం, వారి అభ్యున్నతికి ముందుండి పని చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని, మొదటి నుంచి బిఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీ అని అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను అగౌరవ పరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, సీనియర్



నాయకులు మోహన్ రెడ్డి, బొల్లనేని బుచ్చం రావు, బక్కతట్ల కుమార్, తాటిపాముల శంకర్, అలగం సంపత్, బాలసాని రాజ్‌కుమార్, చందు, గుడికొండల్ రెడ్డి, ఆకోజు అశోక్, ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి, సింగరవేన సదయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, ముత్తారం ఎస్సీ సెల్ శేఖర్, పెగడ రాజేంద్ర, రాకేష్ తదితరులున్నారు.

# విశ్వభారతిలో సెమ్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో సెమ్స్ ఒలంపియాడ్ పరీక్ష సెకండ్ లెవెల్‌లో భాగంగా పెద్దపల్లి జిల్లా తరఫున ఎన్టీపీసీ విశ్వభారతిలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో ఆదివారం 10 పాఠశాలలకు పరీక్ష జరిగింది. ఈ పరీక్షల్లో విశ్వ భారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్, ప్రగతి హైస్కూల్, స్పందన, గుడ్ మార్నింగ్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ తదితర పాఠశాలకు పోటీ పరీక్షలు నిర్వహించారు. పరీక్ష నిర్వహణను సెమ్స్ ఒలింపియాడ్ రాష్ట్ర కన్వీనర్ రామచంద్రారెడ్డి, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు బందారపు యాదగిరి గౌడ్, ట్రస్మా అధ్యక్షులు అదర్ సండే సమ్మారావు, రామగుండం సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, జిల్లా సెక్రెటరీ తిరుపతి రెడ్డి, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షలు విద్యార్థుల మేధస్సును పెంపొందించే విధంగా ప్రతిభను వెలికి తీసే విధంగా అన్ని పోటీ పరీక్షలకు ట్రైనింగ్ అయ్యే విధంగా ఉంటాయని రాష్ట్ర కన్వీనర్ అరకాల రామచంద్రారెడ్డి తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయని రాజనర్సు తల్లి లక్ష్మి ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీలు లక్ష్మి మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. వారి వెంట ముత్తారం పిఏసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లాడి యాదగిరి రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రత్న కొమురయ్య, కోటగిరి శ్రీనివాస్, మహ్మద్ హుస్సేన్, చీరాల వెంకటయ్య, గౌరిశెట్టి సత్యనారాయణ తదితరులున్నారు.

# పొట్టి శ్రీరాములు వర్ధంతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.




గోదావరిఖని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీ, ట్రెజరర్ ఆద్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం స్వీట్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్, డిస్టిక్ ఇన్‌ఛార్జి, ఈసి మెంబర్స్ పాల్గొన్నారు.




# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన గోగులకొండ రాఘవాచారి అప్పుల బాధ భరించలేక జీవితంపై విరక్తి పుట్టి ఆత్మహత్య యత్నం చేసుకోగా చికిత్స చేసుకొని ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత మృతి చెందినట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఈ నెల ఐదున ఆర్థిక ఇబ్బందులతో గోగులకొండ రాఘవాచారి ఆత్మహత్యకు పాల్పడగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని నేమ్స్ కు గాంధీ ఆసుపత్రికి తరలించారు కుదుటపడ్డాక ఇంటికి తీసుకొని వచ్చారు ఈనెల 16న తెల్లవారుజామున రెండు గంటలకు గోగులకొండ రాఘవాచారి చికిత్స పొందుతూ మరణించినాడని మృతుని భార్య గోగులకొండ తార తెలిపారు 20 లక్షలకు పైగా అప్పులు చేశారని తనకున్న వెల్డింగ్ షాపు లో నష్టాలు వచ్చాయని తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

# కొత్తపల్లి శివారులో మహిళ దారుణ హత్య

**ఆస్తి వివాదాలే కారణమా?**

కరీంనగర్ క్రైం,ప్రభాత వార్త:



కొత్తపల్లి మండల కేంద్రం శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలో మహిళ దారుణ హత్యకు గురైంది. కాల్వ పక్కన రహదారిపై రక్తం మడుగు ఉండడంతో అటుగా వెళ్లిన స్థానికులు మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహం వద్ద ఆనవాళ్ళ కోసం దర్యాప్తు ప్రారంభించారు. మెడపై బలమైన గాయం ఉండడంతో గొంతు కోసి హత్య చేసి ఉంటారని భావించిన పోలీసులు ఆ కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. మృతురాలు ఎవరై ఉంటారా అని కోణంలో స్థానికులను విచారించగా ఎలాంటి ఆనవాళ్లు లభ్యం కాకపోవడంతో కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించారు. అదే సమయంలో మృతురాలు నుస్తులాపూర్ గ్రామానికి చెందిన వెంకటమ్మగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంకటమ్మకు సంబంధించిన ఆస్తి పంపకాల్లో కుటుంబ సభ్యుల మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నట్లు విచారణలో గుర్తించారు..నిందితులు కుటుంబసభ్యుల్లో ఎవరైనా ఉంటారనే కోణంలోనూ విచారణ జరుపుతున్నారు.ఘటన స్థలాన్ని ప్రొబేషనరీ ఐపిఎస్ వసుంధర ,రూరల్ ఏసిపి శుభంప్రకాష్,సీఐ ప్రదీప్ పరిశీలించారు.డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం బృందం పరిశీలించి ఆధారాలు సేకరించారు.అనంతరం ఘటన స్థలంలో పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వెంకటమ్మ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఇన్ స్పెక్టర్ ప్రదీప్ తెలిపారు.

# ఒంటరితనం భరించలేక వ్యక్తి ఆత్మహత్య

కరీంనగర్ క్రైం ప్రభాత వార్త :

నగరంలోని హనుమన్నగర్ కు చెందిన వ్యక్తి ఒంటరితనం భరించలేక వురి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వన్ టౌన్ పోలీస్ లా కథనం మేరకు వివరాలిలా వున్నాయి.హనుమాన్ నగర్ కు చెందిన గంపల సంపత్ (35) పెళ్లయి ఇద్దరు పిల్లలు ఉన్నారు.అయిదేళ్ల క్రితం భార్యతో విడాకులు కావడం తో ఒంటరిగా వుంటున్నాడు.ఆదివారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ కు కరెంట్ వైరుతో వురి వేసుకున్నాడు. వాచమెన్ పని చేసే తండ్రి తిరిగి వచ్చేసరికి తలుపు తేయకపోవడం తో అనుమానం వచ్చి తలుపులు పగలగొట్టి చూడగా చనిపోయి వున్నాడు.వెంటనే పోలీస్ లకు సమాచారం అందించడంతో అక్కడకు చేరుకున్న పోలీస్ లు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి సాయిలు ఇచ్చినా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.

# శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీలక్ష్మి నారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు

...స్వామి వారిని దర్శించుకున్న
ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**కోరుట్ల, ప్రభాతవార్త** కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ షోడశ వార్షికోత్సవ జరుగగా, ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ ఆహ్వాన మేరకు విచ్చేసి శ్రీఅష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామిని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింహారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మి నారాయణస్వామి కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీఅష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వనతడుపుల నర్సయ్య మేడిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్ కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు భీమావరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నెగూడెం మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి పుప్పాల ప్రభాకర్ ముత్యాల గంగాధర్ ఉప్పులూటి రాఘవులు వెంకటేశ్వరరావు నాగరాజు రాజు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వయోవృద్ధుల చట్టం పై అవగాహన సదస్సు

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్, ,పెన్షనర్స్ అసోసియేషన్ల కోరుట్ల డివిజన్ శాఖల ఆధ్వర్యంలో వయోవృద్ధుల రక్షణ,పోషణ సంక్షేమ చట్టం పై వయోధికులకు,వారి కొడుకులకు,కోడళ్లకు,వివిధ సంఘాల ప్రతినిధులకు రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అవగాహన కల్పించారు. శనివారం శివసాయి ఫంక్షన్ హాలులో రాత్రి వరకు జరిగిన ఈ సదస్సులో కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ సంఘాల ఆధ్యక్షుడు పబ్బా శివానందం 77 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ ప్రధాన సలహాదారు గా ఎన్నుకున్న గుంటుక సాంబమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిలుక గంగారాం, అసోసియేట్ అధ్యక్షుడుగా డి.రాజేశ్వర్ లచే హరి ఆశోక్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. వారిని జిల్లా,డివిజన్ కార్యవర్గాల ప్రతినిధులు సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ వివిధ సంఘాల ప్రతినిధులకు వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్,, జిల్లా నాయకులు పి.సి.హన్మంత్ రెడ్డి, ,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం,అసోసియేట్ ప్రెసిడెంట్ రాజేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాబితల్లి,కోశాధికారి ఎన్.లక్షీ ్మ నారాయణ, సంయుక్త కార్యదర్శి ,టి.రాజయ్య, చిన్న మల్కయ్య, కల్లూరు మాజీ సర్పంచ్ వంతడ్పుల ఆంజయ్య,కొరుట్ల,మేడి పల్లి,కథలాపూర్ మండల సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్,బీసీ జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మ దగ్ధం

మేడిపల్లి, ప్రభాతవార్త



మొన్న అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల తీళీళీ ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారని, అమర్యాదగా అసభ్యంగా ప్రవర్తించడం పట్ల టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డీ ఆధ్వర్యంలో మేడ పల్లి మండల కేంద్రంలో కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డీ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ నాయకులు ఇదే విధంగా మాట్లాడితే భవిష్యత్తు లో తీవ్ర పరిణామాలు ..ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలొ భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డీ, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయెల్ వర్కింగ్.. ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డీ ..ఎస్సీ సెల్ అధ్యక్షులు మ్యాదరి లాజర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్ మండల సీనియర్.. నాయకులు ..గడ్డం శ్రీనివాస్ రెడ్డీ ..శ్రీపాటి దామోదర్ ఉరుమడ్ల నర్సయ్య ముస్కెం జలంధర్ దాసరి శంకర్ చిట్యాలా..రాజేష్ ఏనుగంటి హరీష్ పనుగంటి రాజేష్ డప్పు ప్రేమ్ సాగర్, వినయ్ రెడ్డి, ..చెక్కపెల్లి సంజీవ్ బొమ్మేనా ప్రశాంత్ .. అంకం ప్రభాకర్ లింబాద్రి, జైశెట్టి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

కోరుట్ల పట్టణ ఆదర్శ నగర్ లో గల శ్రీ అష్టలక్షి ్మ సహిత శ్రీలక్షీ ్మ నారాయణ స్వామి దేవాలయ షోడశ వార్షికోత్సవ ఆదివారం ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, నిత్యారాధన,శాత్తుముత్తై శాంతిపాఠం, అగ్ని ప్రతిష్ట, యాగశాల ప్రవేశం, చతుస్థానార్చన, నిత్యహవనం, మూలమంత్ర మూర్తి, మంత్ర హవనములు, సంతానం ప్రాప్తి కొరకు గరుడ సంతాన గోపాల హవనం పంచసూక్త హవనం, పూర్ణాహుతి, ధ్వజారోహణం, సంతానం కొరకై గరుడ ప్రసాదం అందజేయడం జరిగింది. అలాగే సాయంత్రం ఆరు గంటలకు సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం యాగశాలలో చతుస్థానార్చన నిత్యహవనము పంచసూక్త హవనము పూర్ణాహుతి బేరి పూజ దేవత ఆహ్వానము బలిహరణం తీర్థ ప్రసాద గోష్టితో కార్యక్రమాలు ముగించారు ఇట్టి కార్యక్రమాలు యజ్ఞచార్యులు శ్రీరామాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్నయ్య ఫోటో చేయడం జరిగిందని అలాగే అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వహకులు బురుగు రామస్వామి గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు శ్రీనివాసాచార్యులు శ్రీకాంతాచార్యులు బాలాజీ స్వామి వరుణ్ వాసుదేవాచార్యులు రమణాచార్యులు ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనా చారి శ్రీ పెరంబదూరి శ్రీనివాస్ ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ ఎలిశెట్టి భూమారెడ్డి పుప్పాల ప్రభాకర్ ముత్యాల గంగాధర్ ఉప్పులూరి రాఘవులు పడాల వెంకటేశ్వరరావు బాదం పురుషోత్తం చిలుక గంగాధర్ రేగుల మోహన్ కాలనీవాసులు భక్తులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు



# కోరుట్ల వార్త



## ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరడమే ధ్యానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మనం ఉన్న స్థితి నుండి మానసికంగా ఉన్నత స్థితికి చేరుకోవడమే ధ్యానం అని హార్ట్ ఫుల్ నెస్, రామచంద్ర మిషన్ యోగ ట్రైనర్ హరికృష్ణ పేర్కొన్నారు. హార్ట్ ఫుల్ నెస్ సంస్థ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో 3 రోజుల ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జరిగిన యోగ కార్యక్రమం ఆకట్టుకుంది. మొదట నిర్వాహకులు మంచాల కృష్ణ మాట్లాడుతూ హార్ట్ ఫుల్నెస్ సంస్థ లక్ష్యాలను పరిచయం చేశారు. ధ్యాన శిక్షకులు హరికృష్ణ మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల ఆధ్యాత్మికతతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. మన ప్రస్తుత స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరుకోవడానికి ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉండడానికి ధ్యానం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మోటూరి రాజు, నిర్వాహకులు కేఎల్ఎన్ కృష్ణ, పడిగెల శ్రీనివాస్, మంచాల జగన్, బట్టు హరికృష్ణ, మంచాల రాజలింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఎల్ విజేతకు ట్రోపి అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలో కోరుట్ల మండల బీఆర్ఏస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ నిర్వహిస్తున్న ఎంపీఎల్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరిగింది. ఈ ప్రీమియర్ లీగ్ ఈరోజు ఫైనల్ లో గెలుపొందిన జట్లకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రమశిక్షణ అలవడుతుందన్నారు. యువత విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారస్తుల లీగల్ అడ్వైజర్ గా న్యాయవాది మహ్మద్ నయీమొద్దిన్



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త** జాతీయ చిరు వ్యాపారస్థుల సమాఖ్య, జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గానికి, కోరుట్ల, మెటుపల్లి మున్సిపల్ పరిధిలోకి లీగల్ అడ్వైజర్ మెటుపల్లికి చెందిన యువ న్యాయవాది మహ్మద్ నయీమొద్దిన్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర సమాఖ్య ఆదేశాల మేరకు నియామకం చేపట్టారు

# ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలి

**- టీకాలు వేసుకుంటే రోగాలు నివారణ**
**- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం లాంటివి**
**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
రోగులు ప్రభుత్వ ఆసుపత్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల నియోజకవర్గానికి చెందిన 102 లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 28 లక్షల 25 వేల రూపాయల విలువగల చెక్కులను మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు టీకాలు వేసుకోవడం ద్వారా రోగాలు నివారించవచ్చు. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి 320 పడకల ఆసుపత్రి మంజూరు అయింది. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. జగిత్యాల నియోజక వర్గానికి రాష్ట్రంలోనే అత్యధిక పల్లె దవాఖానా లు మంజూరు అయ్యాయి లింగం పెట్ పల్లె దవాఖానను త్వరలో ప్రారంభం చేసుకుందాం. మెడికల్ కాలేజి ఏర్పాటు తో నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుంది. సిఎం సహాయ నిధి చెక్కుల నిరుపేదల కు ఒక వరం లాంటిది అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు, నాయకులు నారాయణరెడ్డి, మనోహర్ రెడ్డి, నారపాక రమేష్,



చెరుకు జాన్ , గోడిసెల గంగాధర్, సొల్లు సురేందర్, పాక్స్ చైర్మన్ నరసింహారెడ్డి, దుమల రాజకుమార్ , చెట్పల్లి సుధాకర్, ఆయా మండలాల , పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్ లు, సర్పంచులు, ఎంపీటీసీ లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచక్రాలకు ఘనంగా కుంకుమార్చ108 శ్రీ చక్ర లలితమాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**ఆలయ ఫౌండరి ట్రాస్టీ చైర్మన్ చెల్లం స్వరూప**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
జగిత్యాల. జిల్లాలో నీ రూరల్ మండలం పొలాసలోని శ్రీ లలితామాత ఆలయంలో ఆదివారం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే వేడుకలు వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబీ వేణుగోపాలా చార్య కౌశిక పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ తీగుళ్ల విషు శర్మ నేతృత్వంలో, ఆలయ ఫౌండరిట్రాస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, ఆలయ కమిటీ, ట్రాస్టీ సభ్యుల సమక్షంలో వార్షికోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. అమ్మవారిని భక్తులు, సుహాషిణిలు దర్శించుకుని భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రాస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్యా ఆధ్వర్యంలో శ్రీ చక్రాలకు మహిళలు కుంకుమ పూజలు చేయగా భక్తుల లలితామాతా నామ స్మరణతో ఆలయం మారుమ్రోగింది. ఆదివారం కొట్నం, శివ పార్వతులకు పంచా మృతాభిషేకం,



108 శ్రీ చక్రాలకు కుంకుమార్చన, హారతి, మంత్రపుష్పం, అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించార. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, ట్రాస్టీ సభ్యులు, భక్తులు, మాతలు పాల్గొన్నారు.

## బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ ధరూర్ క్యాంపు అంతర్గం రోడ్డులో అమీగోస్ బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ అడబాల జ్యోతి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కమటాల శ్రీనివాస్, హరికృష్ణ, ఎలిగేటి నరసయ్య, మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ కె ఎన్ఆర్ కాలేజ్ వాకార్స్ అసోసియేషన్ ఎన్నికలు అధ్యక్షులుగా గుండా సురేష్

జగిత్యాల జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్కేఎన్ఆర్ కాలేజ్ వాకార్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించి కార్యవర్గన్ని ఓటింగు ద్వారా ఎన్నుకున్నారని ప్రచార కార్యదర్శి కొడిపెల్లి పురుషోత్తం రెడ్డి తెలిపారు. రెండు ఏళ్లపాటు కార్యవర్గం కొనసాగనున్నద. అధ్యక్షులుగా గుండా సురేష్, ఉపాధ్యక్షులుగా పిల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా సాగి శ్రీధర్ రావు, కోశాధికారీగా ఎంబారి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు గా సిగిరి రాజేందర్, మామిడిపెల్లి రాజు, ప్రచార కార్యదర్శులు గా కొడిపెల్లి పురుషోత్తం రెడ్డి, కూస్నుబ శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శి గా వేముల శ్రావణ్ తో పాటు 10 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా చల్ల లక్ష్మారెడ్డి, మేళ్ల రవీందర్లు వ్యవహారించారు.



## ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శాసనమండలి సభ్యులు కల్వకుంట్ల కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రివర్యులు తెలంగాణ ఆర్థిక సంఘం మొదటి చైర్మన్ జి రాజేశం గౌడ్శాసనమండలి సభ్యులు మరియు తెలంగాణ జాగృతి ప్రెసిడెంట్ కల్వకుంట్ల కవిత ని హైదరాబాద్ వారి నివాసం లో మాజీ మంత్రి జి . రాజేశం మరియు బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంతెన మధు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్బంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు సంబంధించి రిజర్వేషన్ ల గురుంచి చర్చించారు ఈ యొక్క విషయం శాసనమండలి సభ్యులు కవిత శాసన మండలి లో బీసీ లకి సంబంధించి 3 బిల్లులు 1)విద్యలో 46 రిజర్వేషన్ 2)ఉద్యోగాలలో 46 రిజర్వేషన్ మరియు పొలిటికల్ లో 42 కల్పించాలని ఈ యొక్క రిజర్వేషన్ ల కోసం పోరాడుతానని మరియు జగిత్యాల నియోజకవర్గం సంబంధించి పలు విషయాలు చర్చించారు.

## జగదీశ్వర్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

**అసెంబ్లీ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలపై**
**జగదీశ్వర్ రెడ్డి, కెటిఆర్ దిష్టి బొమ్మల దగ్ధం**



కొడిమ్యాల, ప్రభాతవార్త:
శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ సమావేశాల్లో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం రోజున కొడిమ్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు స్థానిక కొడిమ్యాల అంగడి బజార్ ఆవరణలో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, కెటిఆర్ ల దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. స్పీకర్ ను అగౌరవపరిచిన జగదీశ్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, నాయకులు చంద్ర మోహన్ రెడ్డి, స్వామి, గంగయ్య, అంజయ్య, గాజుల శంకర్ గౌడ్, నాగార్జున, నికిల్, సుల్తాన్ పాషా తదితర నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## సూర్య ధన్వంతరి దేవాలయములో పల్లకి సేవ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:
జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము లో స్వామి వారికి పల్లకి సేవ ఆదివారం నిర్వహించారు. పల్లకి సేవ ఆనంతరం . సత్సంగ నిర్వగించారు. ఈ కార్యక్రమములో ఫౌండర్ చైర్మన్ వడ్లగట్ట రాజన్న, వొడ్నాల శ్రీనివాస్ , బారతాల రాజసాగర్, తదితరులు పాల్గొన్నారు. సత్సంగం ముగిసిన తర్వాత స్వామి వారికి హారతి తీర్థ ప్రసాదములు భక్తులకు అందజేశారు..

## ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ సమావేశాల్లో చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం జగిత్యాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. స్పీకర్ ను అగౌరవపరిచిన జగదీశ్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రాజేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ శంకర్, మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేందర్, బింగి రవి, దుర్గయ్య, యూత్ నాయకులు గుండ మధు, రఘువీర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మన్సూర్ అలీ, స్వామి రెడ్డి, మొగిలి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ మహిళా ఐకాన్ అవార్డు అందుకున్న న్యాయవాది అల్లే వనిత



రాయికల్ ప్రభాతవార్త:
అతి తక్కువ కాలంలోనే మహిళ న్యాయవాది గా మహిళల హక్కులపై అవగాహన కల్పిస్తూ న్యాయ రంగంలో రాణిస్తున్న రాయికల్ పట్టణానికి చెందిన అల్లే వనిత ను లంబోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ ఉమెన్ ఐకాన్ అవార్డుకు ఎంపిక చేసారు ఈ రోజు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రం లో జరిగిన అవార్డు స్వీకరణ సమావేశంలో ఆమె అవార్డు అందుకున్నారుఇట్టి సందర్భంగా నిర్వాహకులు నక్క అశోక్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించి ప్రతిభ కనబరచడం అభినందనీయమని నేటి మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన న్యాయవాది వనిత కు ఈ అవార్డు దక్కడం అభినందనీయం అని ఎందరో మహిళ లు ఆమె ఆదర్శంగా తీసుకోవాలని విద్య, వైద్య వ్యాపార ,వృత్తి, మరియు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో మహిళలు మేధావులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకుడు రజాక్ హత్య కేసులో నిందితులను శిక్షించాలి

**పార్టీ సీనియర్ నాయకుడు రైసుద్దీన్**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి రజాక్ హత్య జరిగి ఏడాదిన్నర గడుస్తున్న అసలైన హంతకులు వణుకు బెనుకు లేకుండా ఇప్పటికీ ప్రజల మధ్య దర్జాగా తిరుగుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎం డి రైసొద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా రజాక్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎండి రైసుద్దీన్ ఆధ్వర్యంలో సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ ఐ కిరణ్ కుమార్ లకు మెట్పల్లి పోలీస్ స్టేషన్లో వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరుస హత్యలతో అట్టుడికిన మెట్పల్లి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి రజాక్ హత్య తీవ్ర సంచలనం రేపడమే గాక, అప్పట్లో కోరుట్ల నియోజకవర్గంలో శాంతి భద్రతల వైఫల్యం రాష్ట్రవ్యాప్తంగా చర్చనియాంశమైందని అన్నారు. హంతకులను పెంచి పోషిస్తున్న సదరు రాజకీయ నాయకులు, ఈ హత్యతో సంబంధమున్న అసలైన హంతకులకు పరోక్షంగా మద్దతిస్తున్నారని, వారి అండతోనే అసలైన హంతకులు జనం మధ్య బహిరంగంగా తిరుగుతున్నారని మండిపడ్డారు. 16.8.2023 రోజున నిజామాబాదు జిల్లా కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొని తిరిగి వచ్చిన ఎండి రజాక్ తన స్వగ్రామం ఐలాపూర్ వెళ్తున్న క్రమంలో దారి కాచి కిరాతంగా హత్య చేశారని తెలిపారు. పోలీసులు దీనిని ప్రత్యేక కేసుగా పరిగణించి ఇట్టి కేసును పునః విచారణ చేసి తప్పించుకు తిరుగుతున్న అసలైన నేరస్తులను జైలుకు పంపి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్, మెట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్, నాయకులు ఆసిఫ్, పాపేష్, జయరాజ్, పొన్నాల ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఆర్టీసీ సిబ్బందికి మజ్జిగ అందచేత

మెట్ పల్లి, ప్రభాతవార్త:



మెట్ పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ దేవరాజ్ ఆదివారం ఆర్టీసీ సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్ లు అందచేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ దేవరాజ్ మాట్లాడుతూ.. వేసవి ఎండలు తీవ్రమవుతున్నందున సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మజ్జిగ ను అందించామని అన్నారు. బస్టాండ్ లో కండక్టర్, డ్రైవర్లకు, డిపో లో సిబ్బందికి మజ్జిగ అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం

**ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ పంచముఖ అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్స వం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజనమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు హరిప్రసాద్ శర్మ వేదమంత్రోచ్చారణ మధ్య ఆలయంలో మూల విరాట్ లకు పంచామృత అబిషేకాలు నిర్వహించి, 108 పాదులతో ఆలయంలో ఉత్స వ మూర్తులైన గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్ప స్వామి, పంచముఖ అంజనేయస్వామి విగ్రహాలకు అభిషేకం నిర్వహించారు. ఆలయ గోపురం కు అభిషేకం చేసి, యజ్ఞ ,పూర్ణాహుతి నిర్వహించారు. అనతరం అయ్యప్ప స్వామి కీ ప్రత్యేక హారతులు ఇచ్చి, భక్తులకు తీర్థప్రసాదలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు దొమ్మటి ప్రవీణ్, కార్యనిర్వహణ కమిటీ అధ్యక్షులు గంగుల వివేక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కోట బుచ్చి గంగాధర్, చింత లవకుమర్, చిలమంతుల శివ కుమార్, బండారి మారుతి, అర్చకులు అశోక్ శర్మ, సాగర్ శర్మ, భరద్వాజ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మల దగ్ధం

భీమారం, ప్రభాతవార్త:

టిపిసిసి ఆదేశాల మేరకు, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి సూచన మేరకు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి గారి అధ్యర్యంలో భీమరం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గౌరవ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్ ల దిష్టిబొమ్మలను ఆదివారం దగ్ధం చేశారు. బిఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమాన పరిచే విదంగా ప్రవర్తిస్తున్నారన్నారు. మొన్న అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి గారు ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదను మంట గలిపారన్నారు. గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారన్నారు. లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని, దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారన్నారు. ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారని, దళితుల పట్ల ఎంత వివక్ష చుపించారో అందరికి తెలుసన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చెర్మెన్ మిట్టపల్లి రాజిరెడ్డి, జిల్లా నాయకులు నీరటి మల్లేశం, ఉరుమడ్ల లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్య, తోకల నర్సయ్య, గ్రామశాఖ అధ్యక్షులు బక్కురి నరేష్, బిసి సెల్ అధ్యక్షులు ముంజ కిషన్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, మండల అధికార ప్రతినిధి ఏనుగుంటి హరీష్, సోషల్ మీడియా ఇంచార్జ్ భూరం అరుణ్ కుమార్, మాజీ సర్పంచులు దువ్వస గంగాధర్, ఉత్కం శంకర్ గౌడ్, అంగడి ఆనంద్, బాలసని లహరిక మారుతి, మార్కెట్ కమిటీ సభ్యులు పల్లి భీమయ్య, సురకంటి రాజిరెడ్డి, సీనియర్ నాయకులు చెక్కపెల్లి సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, చెక్కపెల్లి శంకర్, సర్వనందం, చుక్క తిరుపతి, పుల్లురి దేవయ్య, ఆవ సాగర్, కొత్తపల్లి అజయ్, ఎండి మబ్బుల్, పుట్ట రాజేందర్, రాజేష్, ముదిగొండ రాజేష్ తదిరులు పాల్గొన్నారు..

## ఉచిత వైద్య శిబిరం

మేడిపల్లి, ప్రభాతవార్త:



మేడిపల్లి మండలంలోని తొంబారావుపేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఆర్థో జనరల్ హాస్పిటల్( ముంబాయి హాస్పిటల్) జగిత్యాల ఆధ్వర్యంలో డాక్టర్ గి విజయ రెడ్డి ఎముకల వైద్యులు గ్రామపంచాయతీ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు వందమంది రోగులను పరీక్షి ంచి, ఆరోగ్య సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్, మెన్నేని. తిరుమల్ రావు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్‌లో..**

మండలం లోని కొండాపూర్ గ్రామంలో ఈ రోజు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జగిత్యాల లోని శ్వేత హాస్పిటల్ డాక్టర్ వై రాహుల్ గారి ఆధ్వర్యంలో మన కొండాపూర్ గ్రామం పద్మశాలి కళ్యాణ మండపం నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో మమేక మయి రోగుల సేవ చేయడంలో వున్న తృప్తి డాక్టర్లకు వేరే ఎందులో ఉండదన్నారు. ఇట్టి శిబిరం లో ఉచితం గా బీపీ షుగర్ పరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగా ఇచ్చారు. పరీక్ష ల నిమిత్తం వచ్చిన ప్రజలకిఆర్ ఎంపి డాక్టర్లు వంగరి కృష్ణమోహన్, గుంటుక రాజశేఖర్ లతో పాటు గ్రామ యువకులు స్వచ్ఛందంగా సేవలు అందించారు.

## గుంటుక చంద్ర ప్రకాష్ అభినందనలు

కోరుట్ల, ప్రభాతవార్త:



లయన్స్ ఇంటర్నేషనల్ 320బి జిల్లా రెండవ ఉప గవర్నర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన లయన్ గుంటుక చంద్ర ప్రకాష్ పీఎంజేఫ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అభినందన తెలిపారు. ఈ సందర్భంగా లయన్ గుంటుక చంద్ర ప్రకాష్ గారి నాయకత్వం జిల్లాలో లయనిజాన్ని మరింత అభివృద్ధి చేస్తుందని క్లబ్ సభ్యులు ఆకాంక్షి ంచారు. ఈ వేడుకలో ప్రముఖ లయన్స్ సభ్యులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కుందారపు మహేందర్, కార్యదర్శి శ్రీగద్దే నరేంద్ర, కోశాదికారి కొమ్ముల జగపతి రెడ్డి, ఆర్సీ పోతాని ప్రవీణ్ కుమార్, జెడ్సి ఆడేపు కమల, విపి కొమ్ముల జీవన్ రెడ్డి, పి ఆర్ సి డాక్టర్ గండ్ర దిలిప్ రావ్, అడేపు మధు, అల్లాడి ప్రవీణ్, చాప కిషోర్, అలిమిల్ల ఉషాకిరణ్, పిజెడ్సి గుంటుక సురేష్ బాబు, మంచాల జగన్, గండ్ర అజయేంధర్ రావు, గుంటుక మహేష్, దుబాయ్ శ్రీను, పొలస రవీందర్, గజెంగి నాగభూషణ్, మండలోజు రవీందర్, నల్ల గంగాధర్, పడాల నారాయణ గౌడ్, బండి మురళీ, కొత్త విద్యా సాగర్, గొనే అనిల్, తునికి రాజేష్, గంగుల రాజశేఖర్, మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవధుర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో అవినాష్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

మెట్ పల్లి, ప్రభాతవార్త:



హైదరాబాద్ లో ఆదివారం జరిగిన మూడవ జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో జగిత్యాల జిల్లా మెట్పల్లి కి చెందిన అవినాష్ స్పోర్ట్స్, కరాటే అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి, బంగారు పథకాలు సాధించారు. ఈ ఛాంపియన్షిప్ పోటీలలో వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి దాదాపుగా 500 మందికి పైగా విద్యార్థులు పాల్గొ నగా.. ఇందులో మెట్పల్లి అవినాష్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ నుండి ఇద్దరు విద్యార్థులు అండర్ 12 ఇయర్స్ విభాగం లో వై. చరిత్ బంగారు పతకం గెలుపొందగా, అండర్ 10 ఇయర్స్ విభాగంలో రామ్ బద్రి బంగారు పతకం సాధించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ జే కె ఎస్. చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎండి పాషా, స్టేట్ జాయింట్ సెక్రెటరీ పసునూరి అవినాష్, నిజామాబాద్ డిస్టిక్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ జోగు శివాని చేతుల మీదుగా మెడల్స్ వేసి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను మెటుపల్లి ప్రాంత ప్రజలు అభినందించారు.

## ఏకరూప దుస్తుల తయారీ పై అవగాహన

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో దుస్తులు కుట్టే మహిళ సంఘాల సభ్యులతో రాబోయే ఆర్థిక సంవత్సరం గాను ప్రభుత్వ పాఠశాలలో అందించే ఏకరూప దుస్తుల తయారీ విధానంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా సెర్ప్ డిపియం విజయభారతి హాజరయ్యారు రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయిలో ప్రధాన సభ్యురాళ్లకు అవగాహన కల్పించడం జరిగింది మండల స్తాయిలో ఆయా గ్రామాల్లో దుస్తులు కుట్టే వారికి ప్రత్యేక అవగాహన కల్పించి సకాలంలో దుస్తులు అందేలా ప్రణాళికలు రూపొందించారు గత సీజన్ లో రూరల్ అర్బన్ మండలంలో సకాలంలో దుస్తులు అందజేసినట్టే ఈ సారి కూడా అందజేసేలా ఆయా గ్రామాల గ్రామ సమాఖ్యలు చొరవ తీసుకోవాలని ఎవరికైనా ఆధునిక జుకి కుట్టు మిషన్లు ఖజాలు గుండీలు కుట్టే మిషన్లు కావాలనుకునేవారికి రుణాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు అలాగే సభ్యులు తీసుకున్న రుణాలు క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లించేలా చూడాలని బ్యాంకు రుణాలు స్త్రీ నిధి రుణాలు నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని వాయిదాల చెల్లపు లు జరిగేలా చూడాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలోఎపియం వి. గంగాధర్ సి. సి. లు రవీందర్ గ్రామ సమాఖ్య అధ్యక్షురల్లు పడాల. జ్యోతి ఎస్. రాజవ్వ వి. ఓ. లు రమ సత్య ట్రెనర్ కె. విజయ పలువురు సభ్యులు హాజరయ్యారు

# కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలి

**-సిరిసిల్ల ఈఎస్ఐ హాస్పిటల్ కు మోక్షమెప్పుడు**
**-ఎండిన పంటలకు నష్టపరిహారం ఎకరాకు 50వేల రూ. లు చెల్లించాలి**
**-సిరిసిల్లలో సిపిఎం భారీ బైక్ ర్యాలీ**
**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



కార్మికుల పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, వర్కర్ టు ఓనర్ పథకాన్ని, టెక్స్ టైల్ పార్కును వెంటనే తెరిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు . సిరిసిల్ల పట్టణానికి ఆదివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా సిరిసిల్లకు విచ్చేసిన సందర్భంగా లోయర్ మానేరు డ్యామ్ , ప్రధాన వీధుల నుండి వందలాది బైకులతో భారీ ర్యాలతో ఆ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు . అనంతరం నెహ్రూ నగర్ అంబా భవాని ఫంక్షన్ హాల్ లో సిపిఎం జిల్లా స్థాయి విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ సిరిసిల్లలో లక్షలాది మంది కార్మికులు నివసిస్తున్నారని వారికి వైద్యం నిమిత్తం ఏర్పాటు చేస్తామన్న ఈఎస్ఐ హాస్పిటల్ కు మోక్షం ఎప్పుడో సిరిసిల్లకు వచ్చిన కేంద్రమంత్రి బండి సంజయ్ బదులివ్వాలని డిమాండ్ చేశారు .మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప ప్రజల కష్టాలు ఆయనకు పట్టవన్నారు ఎంపీగా గెలిచినప్పటినుండి సిరిసిల్ల జిల్లా అభివృద్ధికి నయా పైసా ఖర్చు పెట్టలేదన్నారు . ప్రజలు బండి సంజయ్ ని నిలదీయలన్నారు .కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ప్రజలకు అమలు చేస్తానన్న హామీలు అమలు జరిగేలా ఈ బడ్జెట్ లో కేటాయింపులు ఉండాలన్నారురైతు రుణమాఫీ ఇంకా 10వేల కోట్లు ఇవ్వలేదన్నారు .రైతుభరోసా ఎక్కడ అమలు కావడం లేదన్నారు , వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇవ్వలేదన్నారు, మహిళలకు 2500 లు దళితులకు 12లక్షల రూ. ల అభయహస్తం అమలు కాలేదన్నారు .2లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాట నిలబెట్టుకోవలన్నారు పెన్షన్ల పెంపు ఊసే లేదన్నారు . రాష్ట్రంలో 30లక్షల కుటుం బాలకు ఇల్లు లేవన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఈ బడ్జెట్ లో పరిష్కారం చూపేలా ఉండాలన్నారు . ఎస్సీ ,ఎస్టీలకు జనాభా ప్రతిపాదికన కేటాయింపులు చేస్తున్నారు . కేటాయింపులు కాగితాలకే పరిమితమవుతు ఖర్చు పెట్టడం లేదన్నారు. బీసీ.మైనారిటీ లకు ఏ ఒక్క హామీ అమలు చేయడం లేదన్నారు. ప్రజల్లో ఇప్పటికే వ్యతిరేకత పెరుగుతుందన్నారు. హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ కు గత టి ఆర్ ఎస్ కు పట్టిన గతి పడుతుందన్నారు . కేంద్రం బడ్జెట్ లో తెలంగాణకు బీజేపీ అన్యాయం చేసిందన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ప్యాక్టరీ రాలేదు,బయ్యారం ఉక్కు ఊసే లేదన్నారు . తెలంగాణా వాటా రాష్ట్రానికి వచ్చేలా ప్రభుత్వంపై డిమాండ్ చేస్తున్నామన్నారు .ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒక్క రూపాయి అభివృద్ధికి. కేటాయించలేదన్నారు. ఇద్దరు మంత్రులు, 8ఎంపీలు ఉండి ఎందుకు అని ప్రశ్నించారు. దక్షి ణాది రాష్ట్రాలకు ఎంపీ సీట్లు తగ్గించే కుట్రలను తిప్పికొట్టాలన్నారు .ఉత్తరాది రాష్ట్రాలకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం సీట్లు పెంచే విధంగా వ్యవహరిస్తోందన్నారు .ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేయాలని చూస్తుందని, ప్రభుత్వ రంగం లేకుంటే రిజర్వేషన్లు ఉండవన్నారు .అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్రం వ్యవహరిస్తోం దన్నారు. బీసీ కులగణకు బీజేపీ ఎందుకు అడ్డుపడుతొందన్నారు. మార్చి నెలలో ప్రజసమస్యలపై సర్వేలు నిర్వహించి ఉద్యమాలు చేపడుతామని చెప్పారు. గ్రామపంచాయతీ కార్మికులు ఆరు నెలలుగా పెండింగ్ వేతనాల కూడా అందకపోవటంతో నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .పవర్లూమ్ కార్మికుల కోసం వర్కర్ టు ఓనర్ పథకానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని టెక్స్టైల్ పార్కులో మూతబడిన పవర్ లూమ్ లను తక్షణమే తెరిపించి కార్మికులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి , జవ్వాజి విమల, కోడం రమణ , మల్లారపు అరుణ్ కుమార్ , జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నరసయ్య, ఎర్రవల్లి నాగరాజు , ముక్తి కాంత అశోక్ ,అన్నల్ దాస్ గణేష్ ,మల్లారపు ప్రశాంత్ ఎలిగేటి రాజశేఖర్ వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నేత మాట్ల మధు ను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ నాయకుల సవాల్ ను స్వీకరించి సిరిసిల్ల పట్టణానికి బయలుదేరిన మాట్ల మధును ఆదివారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు సాక్ష ్యధారలతో సిరిసిల్లకు బయలుదేరిన మాట్ల మధును పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని బిఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు..దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నేతలపై ఫిర్యాదు.. కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మలను తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేయడం పట్ల మండల బిఆర్ఎస్ నేతలు స్థానిక పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నేతల పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకుల పై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు.

**బిఆర్ఎస్ నేతల అరెస్ట్, పోలీస్ హెడ్ క్వార్టర్ కు తరలింపు..**

కాంగ్రెస్ నాయకులు విసిరిన సవాల్ కు సిరిసిల్ల అంబేద్కర్ వద్ద చర్చకు వచ్చామని బిఆర్ఎస్ నాయకులు నిరసనకు దిగగా పలువురు బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని తాడూరు పోలీస్ హెడ్ క్వార్టర్ కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ అక్రమ అరెస్టులు సరికాదన్నారు. సీఎం డౌన్, డౌన్ అంటూ నినాదాలు చేశారు. అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లి రామ్మోహన్, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, నాయకులు పడిగల రాజు, జక్కుల నాగరాజు, కురుమ రాజయ్య, నవీన్ రావు, కుంటయ్య, కృష్ణారెడ్డి, కొయ్యడ రమేష్, పరశురాములు, బండి జగన్, నవీన్ రెడ్డి, గుండు ప్రేమ్, అమర్ రావ్, అఫ్రోజ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# కెసిఆర్ కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మల దగ్దం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచిత వ్యాఖ్యలు, అవమాన పరిచే విధంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారము గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం ప్రధాన రహదారిలో దిష్టిబొమ్మలు దహనం చేసి వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట కలిపారని మండిపడ్డారు. లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమారి తెలంగాణకు వచ్చి కెసిఆర్ ను అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రము ఏర్పడగానే దళిత ముఖ్యమంత్రి చేస్తానని కెసిఆర్ దళితులను మోసం చేశారని దుయ్యబట్టారు. ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఆరోపించారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు దిష్టిబొమ్మలను దహనం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, పార్టీ నాయకులు గౌరీ శంకర్, ప్రసాద్ రావు, భూమరాజం పర్శరాములు, నాగరాజు గౌడ్, సురేష్ ,రాజు, రాజశేఖర్, రాఘవేంద్ర రెడ్డి, నర్సింహులు, లచ్చయ్య, మహేందర్, నాంపల్లి ,ప్రవీణ్ కుమార్ ,యండి యదుల్లా, లక్ష్మణ్, యండి అజాం, మల్లయ్య, బాలయ్య, రాజు గౌడ్, అంజిరెడ్డి, రాజిరెడ్డి, ప్రభాకర్ లతోపాటు వివిధ గ్రామాల చెందిన పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

## మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



సిరిసిల్ల పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ మాట్లాడుతూ.. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల అనుచితంగా వ్యవహరించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి వైఖరిని తప్పుపట్టారు. సభ మర్యాదలను తుంగలో తొక్కి ఎస్సి సామాజిక వర్గానికి చెందిన స్పీకర్ పై దురుసుగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేయడం అన్నారు. శాసనసభ నియమాలను ఉల్లంగించడంతోనే సభ నుంచి సస్పెండ్ చేశారన్నారు . ప్రతిపక్ష నాయకులు అహంకార పూరిత ధోరణి మాని, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, గడ్డం నరసయ్య, సర్వ దేవరాజ్, మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, చందన, చక్రధర్ రెడ్డి, గోలి వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ముస్తాబాద్ మార్చి 16 ప్రభాతవార్త:



ముస్తాబాద్ మండలం బదనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వవిద్యార్థులు సన్మానించారు. అనంతరం మెమొంటోళ్లు అందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్కిరెడ్డి , రాజేశ్వర్ రెడ్డి , సురేందర్ రెడ్డి , వెంకటరమణ , రాజ్ బహదూర్ , లక్షీ ్మనారాయణ , గంగాధర్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ ఆలయంలో చోరీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మ ండలములోని రేపాక రేణుకా ఎల్లమ్మ ఆలయంలో చోరీ జరిగినట్లు గ్రామస్థులు ఆదివారం పేర్కొన్నారు. దేవాలయ ద్వారానికి ఉన్న తాళం పగులగొట్టి దుండగులు అందులో ఉన్న హుండీని ఎత్తుకెల్లినట్లు తెలిపారు. గతములో కూడా మండలములోని ఆయా గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో దొంగ తనం జరిగినట్లు ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. స్థానిక పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# బిజెపిలో జోష్ నింపడానికే కాంగ్రెస్‌పై బండి సంజయ్ విమర్శలు

**- తెలంగాణ అభివృద్ధికి బిజెపి అడ్డుపడుతుంది - బండి సంజయ్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



బిజెపి కార్యకర్తల్లో జోష్ నింపడానికే కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని, అనవసరంగా విమర్శలు చేస్తూ చూస్తూ ఊరుకోమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 8లక్షల విలువగల సిఎం సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలో కేంద్ర హోం శాఖ సహాయం మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. సిరిసిల్లలో బండి సంజయ్ మాట్లాడిన మాటలు చూస్తుంటే బిజెపి, బిఆర్ఎస్ బంధం గల్లీల్లో లొల్లి, ఢిల్లీలో దోస్తీలాగా ఉందని అన్నారు. రాష్టంలో గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాచరిక పాలన జరిగితే దానికి బిజెపి పార్టీ మద్ధతు ఇచ్చిందని అన్నారు. కేంద్రంలో గత 11 సంవత్సరాలుగా రాచరిక పాలన కొనసాగుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వ నైజం ప్రశ్నించే గొంతుకలను ఎక్కడికక్కడ తొక్కేయడమేనని అన్నారు. గతంలో కేంద్రంలో ఈడి, ఐటిలో రాష్టంలో సిబిఐ, పోలీసులను అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు కొనసాగించాయని అన్నారు. 15 మాసాల క్రితం రాష్టంలో రాచరిక పాలన అంతం చేసి ప్రజా పాలనకు ప్రజలు అవకాశం ఇచ్చారన్న విషయాన్ని బండి సంజయ్ గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ చేసే కుయుక్తులకు బిజెపి వంతపాడుతుందని ఎఅన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ నుంచి ఎక్కువ మొత్తం పన్నుల్లో తీసుకొని రాష్ట్రానికి తక్కువ నిధులు అందజేస్తుందని అన్నారు. పన్నుల రూపంలో రూపాయి వెళ్లే బీహార్‌కు 7 రూపాయలు, రూపాయలు వెళ్లే ఉత్తరప్రదేశ్‌కు మూడు రూపాయలు ఇచ్చి, తెలంగాణకు 45 పైసలు ఇస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో సబర్మతి నది, గంగానదిని శుద్ధి చేసుకుంటారు కానీ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచే మూసి రివర్ ఫ్రంట్‌కు నిధులు ఇవ్వమంటే మొండి చేయి చూపిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రీజనల్ రింగ్ రోడ్డుకు, మెట్రోకు, మూసి రివర్ ఫ్రంట్‌కు ఇవ్వకుండా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పోయేలా చేసేది బిజెపియేనని అన్నారు. రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలవబోతున్నారని, ఎంపిటిసిలుగా, జడ్పీటిసిలుగా, ఎంపిపిలుగా, జడ్పి చైర్మన్‌లుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని అన్నారు.

# అడుగంటుతున్న భూగర్భ జలాలు... ఎండి పోతున్న పొలాలు

**- పంట పొలానికి ట్యాంకర్లతో సాగునీరు**

**- పశువుల మేతగా మారుతు వరి పొలాలు**

**- ఆందోళన చెందుతున్న రైతులు**

కొనరావుపేట, ప్రభాతవార్త.






యాసంగి ప్రారంభం నుంచి రైతులను కష్టాలు వెంటాడుతున్నాయి. పంటల సాగుకు ప్రకృతి సహకరించకపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. అప్పులు తెచ్చి పంటలు సాగు చేస్తే, సాగునీరందక పూర్తిగా పంటలు ఎండిపోవడంతో మేతగా మారాయి. మెట్ట ప్రాంతమైన కొనరావుపేట మండలంలో ప్రధాన పంట సాగు వరి కావడంతో యాసంగికి సుమారు 17వేల ఎకరాల వరకు వరి పంట ఎక్కువగా సాగు చేసేందుకు ఆసక్తి చూపారు. ముఖ్య జలవనరులైన మల్కపేట ప్రాజెక్ట్‌తోపాటు నిమ్మపల్లి మూల వాగు ప్రాజెక్టులపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. రిజర్వాయర్ నిర్మాణం పూర్తయినప్పటికీ ఆశించిన స్థాయిలో నీటి నిలువలు లేకపోవడంతో పూర్తిగా భూగర్భ జలాలు అడుగంటి పోయి, బోరు బావులు బోరుమంటున్నాయి. వాటిపై ఆధారపడి సాగు చేయగా, వాటికి సరిపడా నీరు అందకపోవడంతో మొలకెత్తే దశలోనే ఎండిపోయే పరిస్థితి దాపురించింది. వరి పంట పొలాలను పశువులకు, మేకలకు మేతగా రైతులు వదిలి పెట్టారు. గంపెడాశతో వరి పంటలు సాగు చేస్తే, సాగునీరు లేక ఎండిపోవడంతో, పెట్టుబడుల మీద పడే పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మిడ్ మానేరులో ఆశించినంతగా నీటి నిల్వలు ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంతో పూర్తి స్థాయిలో మలకపేట రిజర్వాయర్‌ను నింపడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్ట్‌లో నీటి నిలువలు ఉంటే బోరు బావులలో పెరిగి, వరి పంటల పొలాలకు సాగునీరు అందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సాగునీరు లేక నిజామాబాద్ మల్కపేట, కనగర్తి, వెంకట్రావుపేట, మరిమడ్ల, వట్టిమల్ల గ్రామాల్లో వరి పంట పొలాలు పూర్తి స్థాయిగా ఎండిపోయాయి. నిజామాబాద్‌లో వరి పంటను కాపాడుకునేందుకు రైతులు వాటర్ ట్యాంకులతో నీటిని అందిస్తున్నారు.

### రెండు ఎకరాలు ఎండిపోయింది

**- కొండం మోహన్ రెడ్డి, రైతు నిజామాబాద్**

యాసంగి పంటపై ఎంతో ఆశతో వరి పంట సాగు చేస్తే సాగునీరు లేక పూర్తిగా



ఎండిపోయింది. పంటపై పెట్టిన పెట్టుబడులు మీద పడుతాయని భయంతో వాటర్ ట్యాంకులతో నీటిని పట్టిస్తున్నామని, అయినప్పటికీ ఎండ తీవ్రతలు ఎక్కువగా ఉండటంతో పంటకు నీరు అందడం లేదు. ఎండిపోయిన పంటలను గుర్తించి ప్రభుత్వ పరిహారం అందించి రైతులను ఆదుకోవాలి.

# ప్రజా ఆరోగ్యానికి రాష్ట ప్రభుత్వం పెద్దపీట

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ**

**కథలాపూర్ (మార్చి 16 ప్రభాతవార్త):**

ప్రజా ఆరోగ్యానికి రాష్ట ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ రాష్ట ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. ఆదివారం కథలపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణ లో కథలపూర్ మండల పరిధిలో పలువురుకి మంజూరు అయిన 10 లక్షల 77 వేల విలువ గల 28 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను స్థానిక నాయకులతో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని ఇందులో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంచడం జరిగిందని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు..ఆరోగ్యపరంగా అత్యవసర చికిత్స నిమిత్తం పలువురి కి ఎల్ ఓ సి లను అనారోగ్యంతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి కథలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చిలుకల తిరుపతి ఉండ నారాయణరెడ్డి. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్



కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతి నాగరాజు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్. నాయకులు కల్లెడ గంగాధర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు

# ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలంలోని కోనరావుపేట గ్రామంలో ఆదివారం రోజున శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ,సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకోవడం జరిగింది.అనంతరం యాదవ సంఘం సభ్యులు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్,స్థానిక యాదవ సంఘం నాయకులు,సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లేఅవుట్ తోనే నిర్మాణాలు చేపట్టాలి

**ప్రభుత్వ నిబంధనలు పాటించాలి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతూ న్నాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల మోతే గ్రామ గోవింద్ పల్లి లో ఇ జి ఎస్ నిదులు 35 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .అంతకుముందు శ్రీ శివాంజనేయ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ది కి ప్రజల అందరి సహకారం అవసరం.ప్రజలు లెఔట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి..పట్టణం లో 14జోన్ల 121 సర్వే నంబర్ మార్పుతో చట్టబద్ద అనుమతులు వస్తున్నాయి. గోవింద్ పల్లి వాగు పై 4.5 కోట్ల తో వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరుకు ప్రపోజల్ పంపడం జరిగింది.2 కోట్ల తో మోతే చెరువు పునరుద్ధరణ నిధులు మంజూరు అయ్యాయి.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువల జ్యోతి లక్ష్మణ్,గిరి నాగభూషణం,గోలి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ లు స్వప్న రాజేశ్వర్ రెడ్డి, జుంభర్తి శంకర్,మాజీ కౌన్సిలర్ కొలగాణి ప్రేమలత సత్యం,ఎంపీడీవో వాసవి,గట్టు సతీష్,కస్తూరి శ్రీనివాస్, గుడాల రాజేష్,దయాళ్ శంకర్,మల్లారెడ్డి,,లీగల్, రమేష్, బెజ్జంకీ లక్ష్మణ్,వీరబత్తిని శ్రీనివాస్,ప్రభాత్,శరత్ రావు,భిక్షపతి, ప్రవీణ్ రావు,వార్డు, ఏ ఈ అజయ్,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాజన్నకు పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శివ కల్యాణంలో భాగంగా ఆదివారం స్వామివారికి రాష్ట ప్రభుత్వ విప , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. రాజన్న ఆలయంలో నిర్వహించిన బేరి పూజ, దేవతాహ్వానం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, రాజరాజేశ్వర ఆస్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఐదో రోజుకు చేరిన రిలే దీక్షలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ఎస్సీ వర్గీకరణ అమలు జరిగే వరకు నోటిఫికేషన్ ప్రకటించరాదని



కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలు ఆదివారంకు ఐదో రోజుకు చేరింది. ఆదివారం మాదిగ న్యాయవాదులు దీక్షలు చేశారు. ఈ దీక్షలను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజులు ప్రారంభించారు. ఈ దీక్షలో న్యాయవాదులు జీడి రవితేజ, ఎర్రోళ్ల రమేష్, బత్తుల తిరుపతి, బోనగిరి శివరామకృష్ణ, మహమ్మద్ రఫీ, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ఫ్లెక్సీల దగ్ధం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అమర్యాదగా మాట్లాడినందుకు నిరసిస్తూ ఆదివారం హుజురాబాద్



పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల ఫ్లెక్సీలను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతల వైఖరిని వారు ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్, పుల్ల రాధ, సొల్లు బాబు, మిడిదొడ్డి రాజు, సందమల్ల బాబు, ఆలేటి సుశీల, ఎర్ర రమేష్, బండారి సదానందం, దుబాసి బాబు, జుపాక సంపత్, గడ్డం రాఘవేంద్ర, గంటా కిరణ్, మేకల రాజు కుమార్, సందీప్, ఉమాపతిరావు, తాళ్ళపెల్లి రమేష్, తిరుపతి, ఎండి. రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

కార్మికులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కొప్పుల శంకర్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ కార్మికుల వేతనాలను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వాగ్దానం ఇచ్చిందని, కానీ అమలకు మాత్రం నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు దాటినప్పటికి హామీ మాత్రం అమలు జరగలేదని అన్నారు. రెండు నెలలుగా వేతనాలు అందక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించక పోతే సిఐటియు పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు కొమురయ్య, ఉపాధ్యక్షులు ఆకునూరి సుధాకర్, మొగిళి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఊరుకునేది లేదు

**-- జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఊరుకునేది లేదని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. ఈ సందర్భంగా పత్తి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే బిఆర్ఎస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారు. కాంగ్రెస్ పార్టీ దళిత స్పీకర్ ను నియమిస్తే హర్షించాల్సింది పోయి స్పీకర్ ని ఏకవచనంతో మాట్లాడి కించపరిస్తే



జగదీశ్వర్ రెడ్డి ని సమర్థించడం హేయమైన చర్య అని అన్నారు. బీసీ కులగణన చేసి రాష్ట్రం లోని బీసీ లకు మేలు చేయాలని చేస్తుంటే అడ్డుకోవడం సరికాదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని, కుటుంబ సభ్యులను దూషిస్తూ వీడియోలు పెట్టించడం హేయమైన చర్యగా తెలిపారు. హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని 3 లక్షల కుక్కలకు నాయకుడనటం సరికాదని, నిన్ను, నీ వెంట ఉన్న ప్రజా ప్రతినిధులను ఏమని పిలవాలని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని, పిచ్చి పిచ్చి గా మాట్లాడితే ఊరుకునేది లేదని, నియోజకవర్గం లో తిరగాలంటే జాగ్రత్తగా మాట్లాడాలని, కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను అంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షులు పరుశరామరావు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సత్తి రెడ్డి, ఇల్లందకుంట మాజీ మండల అధ్యక్షులు రామా రావు, దిడ్డి రాము, వంగ రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దీక్షిత్ గౌడ్, సూర్య, ముద్దమల్ల రవి, కోడెం రజిత, తోట స్వప్న, గొడుగు మానస, కోడెం శ్రీను, తిరుపతి రెడ్డి, గడ్డి శ్రీను, శ్రీధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

**-- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సీనియర్ హాకీ క్రీడాకారుడు మోటపోతుల రమేష్ స్మారక తెలంగాణ రాష్ట్ర 8 వ సీనియర్స్ అంతర్ జిల్లా హాకీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ అంటేనే హాకీ అని, ఈ క్రీడా మైదానం నుండి ఎంతో మంది రాజకీయ నాయకులు బయటికి వచ్చారని అన్నారు. హుజురాబాద్ లో ఎన్నో హాకీ టోర్నమెంట్స్ నిర్వహించారని, హుజురాబాద్ నుండి ఎంతో మంది క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించారని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, అప్పుడే విజయం, అపజయం అనే మాటలు గుర్తుకు రావని అన్నారు. జిల్లా క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాను విజయపథంలోకి తీసుకొని వెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు సర్దార్ రవీందర్ సింగ్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరి తోట రాజేంద్ర ప్రసాద్, హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, హుజురాబాద్ హాకీ క్లబ్ కార్యదర్శి గనిశెట్టి ఉమామహేశ్వర్, హాకీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, హాకీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సర్దార్ సురేందర్ సింగ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సర్దార్ కళ్యాణి సింగ్, సీనియర్ క్రీడాకారులు సమ్మయ్య, రవీందర్, చింత శ్రీనివాస్, నల్ల బాలరాజ్, లక్ష్మి నారాయణ, టి. శ్రీనివాస్, ఆరెల్లి రమేష్, సాయి కృష్ణ, బి. తిరుపతి, పిటి శ్యాం సుందర్, ప్రభాకర్, కరీంనగర్ జిల్లా జట్టు కోచ్ మాటూరి రాజేష్, మేనేజర్ మోటపోతుల వినయ్, రాజేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.





# హుజూరాబాద వార్త



## ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అందజేత

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

చికిత్స పొందుతున్న బాధితునికి ఆలయ ఫౌండేషన్ మార్గ దర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ ని అందజేసి



దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల ప్రకారం.... వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో నామని రాజయ్య అనే రైతు అనారోగ్యాని కి గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అవసరం ఉండగా ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో ఆదివారం ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ ను అందజేశారు. నామని రాజయ్య కుటుంబ సభ్యులు నరహరి ఐఏఎస్ అధికారి కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. గత 8 సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలో విద్యా, వైద్యం, ఉపాధి కార్యక్రమాలను చేస్తున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉండి జన్మభూమి పై మమకారంతో సేవ చేయడం గొప్ప సంకల్పం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత, నామని విజేందర్, నామని రమేష్ పాల్గొన్నారు.

## తెలంగాణా కు కేసీఆర్ యే శ్రీ రామరక్ష

**-- సుంకె సమక్షంలో బిఆర్ఎస్ చేరిన కాంగ్రెస్ యూత్ నాయకులు**

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

తెలంగాణకు కేసీఆర్ యే శ్రీరామ రక్ష అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తెలిపారు. బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, యూత్ నాయకులు ఆదివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సుంకె రవిశంకర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సిఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పని చేశారని తెలిపారు. అబద్ధాల హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకత మూట గట్టుకుందని అన్నారు. తెలంగాణకు కేసీఆర్ యే శ్రీరామ రక్ష అని ప్రతి ఒక్కరు నమ్ముతున్నారు. కనుక రానున్న రోజుల్లో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ ఆజ్జు, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ బూరుగుల నందయ్య, యూత్ అధ్యక్షులు కట్ట గోవర్ధన్, బిసి సెల్ అధ్యక్షులు గురిజాల కోటి, సోషల్ మీడియా కన్వీనర్ లు కమల్ గౌడ్, మ్యాకల మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు రాజారామ్, యువకులు పాల్గొన్నారు.



# సింగరేణి సంస్థను సమాధి చేసే చర్యలకు సహకరించడం దుర్మార్గం

**- సంఘటిత పోరాటాల ద్వారానే సింగరేణి రక్షణ**

**- కార్మికుల భద్ర ఐఎఫ్టియు**

**జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్**

**- గోదావరిఖనిలో జిఎల్బికెఎస్ టిజిఎల్బికెఎస్ విలీన సభ**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు సింగరేణి మనుగడకు గుదిబండగా మారాయని, సింగరేణి సంస్థను సమాధి చేసే చర్యలకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు సహకరించటం దుర్మార్గమని ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్, గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఐ.కృష్ణ, జె.సీతారామయ్యలు అన్నారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన బావుల ఏర్పాటు, ఉద్యోగ భద్రత సాధించుకునేందుకు బొగ్గుగని కార్మికులు పోరాటాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులకు మనోధైర్యం కల్పించి ఐక్య పోరాటాల నిర్మాణానికి జిఎల్బికెఎస్ కృషి చేస్తుందని వారు తెలిపారు. గోదావరి ఖని ఐఎఫ్టియు కార్యాలయంలో జిఎల్బికెఎస్ టిజిఎల్ బికెఎస్ విలీన సభ ఆదివారం నిర్వహించారు. ఈ సభకు ఐ.కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో సత్తుపల్లి, కోయగూడెం, శ్రావణపల్లి, కేకే గనిల అమ్మకాలకు వ్యతిరేకంగా మూడు రోజుల సమ్మెతోపాటు అనేక ఆందోళనలో కార్మిక సంఘాలన్ని ఐక్యంగా నిర్వహించారని, నాడు ఉద్యమంలో పాల్గొన్న ఎఐటియుసి, ఐఎన్టియుసిలు సింగరేణి గుర్తింపు ఎన్నికల అనంతరం సింగరేణి గనుల అమ్మకాలకు టెండర్లలో పోటీపడాలని, అధికారుల సంఘంతో కలిసి ప్రభుత్వం యాజమాన్యాలకు లేఖలు పంపారని అన్నారు. ఒడ దాటే వరకు ఒడ మల్లయ్య ఒడదాటినంక బోడి మల్లయ్య అన్నట్లుగా ప్రమాదకరమైందని ఎన్నికల కోసం ఈ కార్మిక సంఘాలు అనుసరిస్తున్న తప్పుడు విధానాలకు నిదర్శనమని వారు అన్నారు. ద్వంద ప్రమాణాలతో సింగరేణికి నష్టం చేయాలని ప్రయత్నం చేయటం కేంద్ర ప్రభుత్వానికి లొంగిపోవడమేనని వారు అన్నారు. బొగ్గు బావల అమ్మకాలకు టెండర్లలో పాల్గొనాలనే విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలన్ని కలిసి పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు ఈ.నరేష్, బి.అశోక్, ఈ.రామకృష్ణ, ఎండి. జాఫర్, గౌని నాగేశ్వరరావు, కాపు కృష్ణ, జి.మల్లేశం, బయ్యి వరప్రసాద్, తాళ్లపల్లి శ్రీనివాస్, రాయమల్లు, శేఖర్, పెరుక మొండయ్య, ఎస్.ప్రసాద్, ఎం.కొమరయ్య, సాంబయ్య. తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి వినతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



సింగరేణి వ్యాప్తంగా థర్డ్ పార్టీ కోల్ కాంప్లింగ్ మజ్దూరీర్ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న 103 మంది కాంట్రాక్టు కార్మికులకు 2024 ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన వేతనాలు చెల్లించకపోవడంపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆదివారం వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి యాజమాన్యం ద్వారా టెండర్ పొందిన ప్రభుత్వ రంగ సంస్థ ఈపిటిఆర్ కంపెనీ నుండి సబ్ కాంట్రాక్టు పొందిన కెసిఎస్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు సంవత్సర కాలంగా వేతనాలు చెల్లించక పోవడం పట్ల కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈపిటిఆర్ కంపెనీ అధికారులను పలు మార్లు సంప్రదించినా స్పందించకపోవడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రిన్సిపల్ ఆఫ్ ఎంప్లాయర్‌గా వ్యవహరిస్తున్న సింగరేణి అధికారులు కార్మికుల వేతనాలకు సంబంధించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు రూ.15వేల నుంచి రూ.21వేలు వేతనం రావాల్సి ఉండగా కేవలం రూ.3వేలు మాత్రమే చెల్లించారని, మిగిలిన వేతనాన్ని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని ఈ వినతి ద్వారా కోరారు. కార్మికుల కష్టాలను అర్థం చేసుకుని తగిన చర్యలు తీసుకుని వెంటనే వేతనాలు చెల్లించేందుకు ఈపిటిఆర్ కంపెనీ, కెసిఎస్ కంపెనీ, సింగరేణి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలో అంబేద్కర్ జ్ఞానమాల

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఎనగందుల కొమురయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ , పూలే అగ్రకుల ధోరణి విముక్తి కోసం అహర్నిశలు పాటు పడ్డారని, దీనికి దళితులు విద్యవంత్కులె చదువుకోవాలని, దాంతో గౌరవం మర్యాద వస్తుందని తెలిపారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కోకన్వీనర్ ఆకునూరి బాలంకూస్, ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బూడిద సమ్మయ్య, మేకల సురేష్, మోహన్, రమేష్, కుమార్, జనార్ధన్, విశాల్, శ్రీనివాస్, శంకర్ తదితరులున్నారు.

# జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యునికి వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలో ఫోటో, వీడియో గ్రాఫర్లకు సబ్సిడీ రుణాలు అందించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్‌ను ఎన్టీపీసీలోని జ్యోతిభవన్‌లో పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్‌లు ఆదివారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఫోటో వీడియోగ్రాఫర్లు ఎప్పటికప్పుడు నూతనంగా కెమెరాలను కొనుగోలు చేయాల్సి వస్తుందని అన్నారు. కెమెరాల కొనుగోలుకు, స్టూడియోల ఏర్పాటుకు సబ్సిడీ రుణాలు అందించేలా కృషి చేయాలని కోరారు. బ్యాంకర్లు షూరిటీల పేరుతో జాప్యం చేస్తున్నారని తెలుపగా, బ్యాంకర్లతో సమావేశం త్వరలో ఏర్పాటు చేసి,!! తొందరగా రుణాలు ఇచ్చే విధంగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కోశాధికారి అల్లం సతీష్, నాయకులు బత్తుల రాజు, చంద్రకాంత్, కొత్తూరి సదయ్య, అంగజాల మల్లయ్య, తుమ్మ కళ్యాణ్ తదితరులున్నారు.

# డెంగ్యూతో మహిళా మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన ఎండి ఆసియా బేగం డెంగ్యూ జ్వరంతో గురువారం మృతి చెందింది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత మూడు రోజుల నుండి జ్వరం రాగా జమ్మికుంట ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించుకుని ఇంటికి తీసుకువచ్చారు శనివారం రాత్రి జ్వరం తీవ్రం కావడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయిస్తుండగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు



# పెద్దపల్లి వార్త

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో 1989 90 విద్యా సంవత్సరంలో చదువుకున్న 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఓదెల శ్రీ లక్ష్మి ౖ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చదువు నేర్పిన గురువులు ఎడ్ల లక్ష్మారెడ్డి, గోలి మల్లయ్య, బొంగోని లింగమూర్తి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు విద్యార్థులందరూ పాఠశాల లో చదివిన సమయంలో నాటి స్మృతులను స్మరించుకున్నారు స్నేహితులందరూ మరోసారి ఇలా అందరం ఒక్క చోటికి చేరడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా వారి బాగోగులు తెలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, మేమొంటాలతో ఘనంగా సత్కరించారు అదేవిధంగా గురువులు విద్యార్థులకు జ్ఞాపకాలు అందజేసినారు అనంతరం గురువులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ్నన కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులను, గురువులను, దేవుళ్లను భక్తితో పూజించడం ఎంతో మంచిదని అదే విధంగా మేము చదువు నేర్పిన విద్యార్థిని విద్యార్థుల యొక్క పిల్లల భవిష్యత్తు కోసం వారిని క్రమశిక్షణతో చదివించడంలో ఒక భాగమని వారు మంచి పేరుతో అభివృద్ధి చెందినప్పుడే తన తల్లిదండ్రులకు గురువులకు ఎంతో పేరు వస్తుందన్నారు. అప్పుడు చదువుకున్న విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని వారి బాగోగులు తెలుసుకోవడం ఎంతో సంతోషదాయకమని వారన్నారు పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఎంతో సందడి చేశారు ఈ కార్యక్రమంలో 45 మంది పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ మొదటి వార్షికోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ మొదటి వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భాలయంలో శ్రీ సీతా రామ లక్ష్మణ దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తదుపరి హోమాది క్రతువులు నిర్వహించి శ్రీ సీతా రామ కల్యాణ మహోత్సవం శాస్త్రి బృందం. వేద పండితులచే వైభవంగా నిర్వహించారు. తదుపరి సీతారాముల ఉత్సవ మూర్తులను!! పల్లకి సేవా ద్వారా ఊరేగింపు నిర్వహించారు. ఈ పల్లాకి సేవలో కోలాటం సభ్యులు కోలాటాలు ఆడుతూ, భజనలు చేస్తూ ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు చెప్యాల రామరావు, కేశవరావు, సత్యనారాయణ రావు, మాధవరావు, ఈశ్వర్, నడిపెల్లి లక్ష్మి ౖ మనోహర్ రావు, మేడి తిరుపతి, ఆలయ పూజారి హరీష్ చార్యలు తదితరులున్నారు.

## వేతనాలలో కోత విధించడం సరైంది కాదు

గోదావరిఖని, ప్రభాతవార్త:

మున్సిపల్ కార్మికుల, ఉద్యోగుల వేతనాలలో కోతలు విధించడం సరికాదని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ పేర్కొన్నారు.!! జీవో 69ని సవరించాలని, 25శాతం వేతనాలు పెంచాల్సింది పోయి కోత విధించడం ఏమిటి అని ప్రశ్నిస్తూ సిఎం రేవంత్ రెడ్డికి లేఖను (ఎక్స్) ట్విట్టర్ ద్వారా ఆదివారం పోస్ట్ చేశారు. నాలుగేళ్లుగా ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలను ప్రభుత్వం పెంచలేదని, ఈ సంవత్సరం అయినా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని కోరారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి మానవతా దృక్పథంతో అలోచన చేసి ప్రభుత్వం వారి పట్ల సానుకూల ధోరణితో ఆలోచించి తగ్గించిన వేతనాలను సవరించడంతోపాటు ప్రస్తుతం ఉన్న వేతనాలను 25శాతం శాతం పెంచాలని దినేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన అనుమతి ఇచ్చిందన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్,జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మ దహనం

చొప్పదండి ప్రభాతవార్త,

శాసనసభలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల తారక రామారావు, జగదీశ్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల ప్రవర్తించిన తీరును నిరసిస్తూ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ పిలుపుతో చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రవర్తించిన తీరు, వారు మాట్లాడిన మాటలు వారి అహంకారనికి నిదర్శనమన్నారు. దళితుడు స్పీకర్ స్థానంలో కూర్చోవడాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోవడం లేదని ఇప్పటికైన వారి ప్రవర్తన మార్చుకోవాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో వారికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు ముద్దం తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ మాజీ కౌన్సిలర్, కొట్టె అశోక్, మునిగాల



సుధాకర్ గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కదారి శంకర్, మావురపు రాములు, గుర్రం రాజేందర్ రెడ్డి, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, చిలుముల స్వప్న, గర్షకుర్తి సునీత, గోస్కుల కొమురెల్లి, వెల్మ కృష్ణారెడ్డి, నల్లాల అఖిల్, గడమల్ల గంగారాం, మారం శ్రీనివాస్ యాదవ్, కట్టెకోల లక్ష్మణ్, చాంద్ పాషా, కొట్టె చందు, రవీందర్ రెడ్డి, రజాక్, జహంగీర్, పాలూరి ప్రసాద్, లింగంపల్లి మల్లయ్య, బత్తిని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## కొండగట్టు లో కోతి ఎత్తుకెళ్లిన బ్యాగు భక్తురాలికి అప్పగింత

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి ఆదివారం దర్శనం నిమిత్తం వచ్చిన సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పుత్తూరు గ్రామానికి చెందిన రమాదేవి వద్ద చేతిలోని బ్యాగులు కొండపై ఉన్న కోతులు ఎత్తుకెల్లగా, ఆమె అరుస్తూ ఏడవగా అక్కడే డ్యూటీలో ఉన్న హోంగార్డు తిరుపతి కోతి ఎత్తుకెళ్లిన బ్యాగ్ ని గోడ ఎక్కి స్వాధీన పరుచుకున్నాడు, కాగా, అట్టి బ్యాగులో అరకులో పుస్తెల తాడు, మూడు బంగారు గుండ్లు, తులం వెండి మట్టలు నగదు 300 ఉండగా వాటిని పరిశీలించి, విచారణ జరిపిన అనంతరం భక్తురాలు రమాదేవికి అందజేసినట్లు అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తెలిపారు,

## సహకార సంఘంలో తక్కువ ధరలో జనరిక్ మందులు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి ప్రాథమిక రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాణ్యమైన చవక ధరల జనరిక్ మందుల షాపులో ప్రజలు తమకు అవసరమైన అన్ని రకాల మందులను 75!! తక్కువ ధరకుకొని లబ్ధి పొందాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.జనరిక్ మందులకు ప్రాచుర్యం కల్పించే ప్రచార ఉద్యమంలో భాగంగా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, తాజా మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో జనరిక్ మందుల గోడ పత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తక్కువ ధరకు మందులు అందించడానికి ప్రారంభించిన పీఎం జనరిక్ ఔషధ యోజన కార్యక్రమాన్ని చొప్పదండి సొసైటీ అందిపుచ్చు కోవడం హర్షణీయం అని మండలంలోని పెద్దలు ప్రజలకు విస్తృతంగా తెలియ చేసి ప్రజలకు లబ్ధి చేకూర్చాలని ఆయన కోరారు.ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవాభావం తో ప్రజలకు మేలు చేకూర్చడానికి గ్రామీణ ప్రాంతంలో మందుల షాపు ఏర్పాటు చేయించిన సొసైటీ చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి , పాలక వర్గ సభ్యులకు ముఖ్య కార్యనిర్వహణాధికారి కళ్లెం తిరుపతి రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను సంఘ సభ్యులైన రైతులు ప్రజలకు తెలియ పర్చి వారికి చవకగా ఔషధాలు అందేలా చూడాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ విలాసాగరం అంజయ్య, బద్దెనపల్లి రాజేందర్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు వెల్మ బాపురెడ్డి, ఒంటెల గంగారెడ్డి, రైతులు మండల సాగర్, సామల శ్రీనివాస్, అప్పిడి రాజిరెడ్డి, కాశవేని మల్లేశం, అమనగంటి శంకరయ్య , తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణం కై నిధుల కోసం కేంద్రమంత్రికి వినతి

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఆదివారం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని మల్యాల గ్రామ విశ్వకర్మ మనుమయ సంఘం సభ్యులు కరీంనగర్ లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు, ఇందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిన్చి నిధులు కేటాయించాలని కృషి చేస్తానని హామీ ఇచ్చారు, కార్యక్రమంలో మల్యాల మండలం బిజెపి మాజీ అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్ కుమార్ తోపాటు విశ్వకర్మ మనుమయా సంఘం సభ్యులు బాసోజీ గోవర్ధన్, కొత్తపల్లి బ్రహ్మచారి, వెంకటచారి, గంగాధర్ ,రాకేష్ మహేష్, గంగాచారి ,రంజిత్ భాస్కర్, స్వామి ,మహేష్ పాల్గొన్నారు

## విద్యార్థులు కృత్రిమ మేదస్సుతో ముందుకు సాగాలి

....ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి





**మల్యాల, ప్రభాతవార్త** నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులందరూ కృత్రిమ మేధస్సు గురించి తెలుసుకుని సమాజంలో చోటు చేసుకున్నటువంటి మార్పులను దృష్టిలో పెట్టుకొని ఇతరుల కంటే పై చేయి గా ముందుకు సాగాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు, ఆది వారం మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఆల్ ఫోర్స్ విద్యా సంస్థ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు, విద్యార్థులకు నైపుణ్యం చాలా ముఖ్యమైనదనీ, ప్రతి విద్యార్థి సృజనాత్మక త పెంపొం దించుకొని ఉపాధ్యాయుల బోధనతో పాటు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు పాటుపడాలన్నారు, వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించిన వివిధ పరీక్షలతో పాటు ఉత్తమ ప్రదర్శన తో ప్రతిభ కనపరిచిన విద్యార్థు లకు ఈ సందర్భంగా అందజేశారు, వేడుకలలో బ్నాగ గా విద్యార్థులు ప్రదర్శించి నటువంటి పలు సంస్కృతిక కార్యక్రమాలు అలరించారు, కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఏ ఓ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మధురానగర్ చౌరస్తాలో బి ఆర్ ఎస్ నాయకుల దిష్టి బొమ్మ దహనం

**గంగాధర ప్రభాతవార్త** అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నేతలు కేటీఆర్ జగదీశ్ రెడ్డి తీరును నిరసిస్తూ గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలపడం జరిగింది ఒక దళిత స్పీకర్ను అవమానించేలా వారు చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే మత్తు తునకలాగా మిగిలాయని వెంటనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు బహిరంగ క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వోడ్నాల యజ్ఞేశ్. ని యోజకవర్గ కాంగ్రెస్. యువజనకాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది



## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**చందుర్తి: మార్చి 16 ప్రభాతవార్త** సబ్బండ వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం అనారోగ్యంతో బాధపడుతు ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న వారికి సిఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి,మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, నాయకులు చింతపంటి రామస్వామి, మల్లేశం, మధు తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు శీఘ్రంగా దర్శనమయ్యే విధంగా ఏర్పాట్లు

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే**
**- రాజన్న ఆలయం, పరిసరాల ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ**

వేములవాడ, ప్రభాతవార్త.

సామాన్య భక్తులకు శీఘ్రంగా దర్శనమయ్యే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే అన్నారు. సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివ కల్యాణం సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదివారం పోలీస అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ స్థలాల ఏర్పాట్లు, కల్యాణ మండపం, గోశాల, ఆలయంతోపాటు పరిసర ప్రాంతాలలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ వెంట ఆలయ ఈవో వినోద్, టౌన్ సిఐ వీర ప్రసాద్, ఆలయ ఈఈ రాజేష్, ఏఈ రాంకిషన్ రావు, ప్రొటోకాల్ ఏఈఓ



జి.అశోక్ ఉన్నారు.

# వేములవాడ వార్త

## నేడు రాజన్న లగ్గం

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో నేడు శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి దివ్య కల్యాణం వైభవంగా జరుగనుంది. ఆలయంలో జరిగే స్వామివారి కల్యాణానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం ధ్వజారోహణం ఎదుర్కొల్లు తరువాత 10గంటల 50 నిమిషాలకు అద్దాల మండపం నందు ఆది దంపతుల కల్యాణ మహోత్సవాన్ని స్థానాచార్యులు భీమశంకర వర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ప్రధాన హోమ సప్తపది, లాజా హోమం, ఔపాసనం, స్థానిక జంగమయ్యలతో శరభ గజ్జెల కార్యక్రమంతోపాటు బలిహరణం కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రి 8గంటలకు పెద్ద సేవలో ఆది దంపతులను అందంగా అలంకరించి పట్టణంలోని పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించనున్నారు.

# ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

కొనరావుపేట, ప్రభాతవార్త.



రాష్ట్రంలోని ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని రైతు వేదికలో కొనరావుపేట మండల పరిధిలోని పలువురికి మంజూరు అయిన 8లక్షల 38వేల విలువ గల 27 సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజల ఆరోగ్యాలకు పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఆరోగ్యపరంగా అత్యవసర చికిత్స నిమిత్తం పలువురికి ఎల్ఓసిలను, అనారోగ్యంతో చికిత్స తీసుకున్న వారికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మండల అధ్యక్షులు పిరోజ్ పాషా, రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్ మాందాల లిబయ్య, వెంకన్న, అజీమ్ పాషా, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు నందు గౌడ్, రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దేవరకొండ నర్సింహ చారి, మండల యూత్ అధ్యక్షులు ప్రభాకర్ తదితరులున్నారు.

# హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తాం

## చందుర్తిలో సీఎం దిష్టిబొమ్మ దహనం

చందుర్తి: మార్చి 16 ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు పోరాటం చేస్తామని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ దీనికి బదులుగా బిఆర్ఎస్ పార్టీ చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో అమలు కానీ హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు ఏనుగుల శ్రీనివాస్, డప్పుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో బీర్పూర్ మండల నరసింహుల పల్లె గ్రామ నాయకులు చిక్కుళ్ల చంద్రన్న అనారోగ్యంతో ఉండగా హాస్పిటల్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కలిసి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. జీవన్ రెడ్డి బీర్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్ మల్లారెడ్డి ప్రవీణ్

# సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

చందుర్తి: మార్చి 16 ప్రభాతవార్త:



సబ్బండ వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం అనారోగ్యంతో బాధపడుతు ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న వారికి సిఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి,మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, నాయకులు చింతపంంటి రామస్వామి, మల్లేశం, మధు తదితరులు పాల్గొన్నారు.

**హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తాం**

**చందుర్తిలో సీఎం దిష్టిబొమ్మ దహనం**

చందుర్తి: మార్చి 16 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు పోరాటం చేస్తామని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ దీనికి బదులుగా బిఆర్ఎస్ పార్టీ చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో అమలు కానీ హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్లు ఏనుగుల శ్రీనివాస్, డప్పుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్, జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మల దహనం

కొనరావుపేట, ప్రభాతవార్త.



మాజీ మంత్రులు కెటిఆర్, జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలను కొనరావుపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి మొదటి నుంచి దళితులు అంటేనే చిన్న చూపని, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, అంతేగాకుండా దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పి బిఆర్ఎస్ మోసం చేసిందని అన్నారు. ఇప్పుడు దళితుడు స్పీకర్ అవటం జీర్ణించుకోలేక స్పీకర్‌ను అవమానిస్తున్నారని, వెంటనే అతని సభ్యత్వాన్ని రద్దు చేసి, అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లన్న, వైస్ చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్లు లింబయ్య, ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు గొట్టే రుక్మిణి, నంద గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్, సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి, మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహ చారి, పెంతల శ్రీనివాస్, ఎక్కల్దేవి శ్రీనివాస్, సదానందం, శ్రీధర్ తదితరులున్నారు.

# కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

చందుర్తి మార్చి 16 ప్రభాతవార్త:

చందుర్తి మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి, నిరాహార దీక్షలు ఆరవ రోజుకు చేరుకున్నాయి నిరాహారా దీక్షలకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ సంఘీభావం తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడ్పిటిసి నుండి ముఖ్యమంత్రి వరకు తన ఎదుగుదలకు కారణం దళితులే అని చెప్పిన ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకువచ్చి మాదిగలకు అన్యాయం చేస్తుందన్నారు, ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11వేల ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసి మాదిగలకు అన్యాయం చేశారన్నారు, వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించాలన్నారు, ఈ కార్యక్రమంలో తర్రె శంకరయ్య, లింగంపల్లి అర్జున్, దుమ్ము రమేష్, కుమ్మరి లక్ష్మణ్, ఆశయ్య, శంకర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే శంకుస్థాపన

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం నిర్మాణం కొరకు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం శంకుస్థాపన చేశారు. మండల స్థాయి అధికారులు, నాయకులతో కలిసి నూతపిహెచ్ సెంటర్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం బుగ్గారం మండలానికి చెందిన 12 లక్షల 87 వేల రూపాయల విలువ గల 39 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలలో పీఆర్ ఏఈఈ మహేందర్ రెడ్డి, బుగ్గారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్, యూత్ అధ్యక్షులు సిగిరి అంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్ తాంద్ర అశోక్ రావు తాంద్ర సత్యనారాయణ రావు ఎండి రహమత్ ఖాన్ పెద్దనవేణి శంకర్, కుడిమ్యల రాజన్న , తాడెపు లింగన్న జంగా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గొల్లపల్లి ప్రభాత వార్త :



అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో 105 మంది లబ్ధిదారులకు 32 లక్షల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు ఆర్థిక నష్టాల బారిన పడకుండా సీఎం సహాయ నిధి ద్వారా సహాయం అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్ని వర్గాల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ భీమ సంతోష్, వైస్ ఛైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్, మాజీ ఎంపిటిసి లంబ దనవ్వలక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్లు కస్తూరి హరికిరణ్, అవునూరి శ్రీధర్, కొండ వెంకటేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు కట్ట లక్ష్మణరావు, కొక్కుల జలంధర్, అత్తెన శివయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపల్లి గంగన్న, గురిజల బుచ్చిరెడ్డి, కిష్టంపేట రమేష్ రెడ్డి, నేరెళ్ల మహేష్, ఓర్సు విజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ యోగా, ఉగ్ర నృసింహ స్వామి వార్ల దక్షిణ దిగ్యాత్ర

ధర్మపురి ప్రభాతవార్త:





శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల భాగంగా సాయంత్రం శ్రీ యోగా, ఉగ్ర నృసింహ స్వామి వార్ల దక్షిణ దిగ్యాత్ర కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం వేళలో ఇరువురి స్వాముల ఉత్సవ మూర్తులను దేవస్థానం ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లకీలపై ఆసీనులను చేసి పూలమాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా పోలీస్ స్టేషన్ కు తీసుకురాగా పోలీస్ అధికారులు సిబ్బంది స్టేషన్ లోనికి ఘన స్వాగతం పలికారు. తదుపరి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేదికపై స్వామివార్లను ఆ సీనులను చేయగా, అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం స్వామి వార్లను ఊరేగింపుగా తిరిగి దేవాలయానికి తీసుకువెళ్లారు. పూజల సమయంలో పోలీస్ స్టేషన్ ఆవరణ అంతా భక్తులతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ శ్రీనివాస్, ఆలయ కమిటీ ఛైర్మన్ జక్కు రవీందర్ , జగిత్యాల డిఎస్పి రఘు చందర్ ధర్మపురి, మల్యాల, జగిత్యాల సి ఐ లు రాం నర్సింహారెడ్డి, నీలం రవి, వేణుగోపాల్, ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ తో పాటు వివిధ మండలాల ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న బాధితునికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శ

ఎండపల్లి, ప్రభాతవార్త:



చికిత్స పొందుతున్న బాధితున్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు, మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన నిమ్మ రాము అనారోగ్యంతో బాధపడుతూ, కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బాదితున్ని పరామర్శించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

పెగడపల్లి ప్రభాతవార్త:



మండలంలోని బతికెపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ సర్వర్, సయ్యద్ జాకిర్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను, అనారోగ్య కారణాలతో మృతిచెందిన తాటిపాముల తిరుపతి కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఒరుగంటి రమణారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు లోక మల్లారెడ్డి, కోరు కంటి రాజేశ్వరరావు, అందే వెంకటేశం, తీర్మని నరసింహారెడ్డి, మడిగల తిరుపతి, షేక్ షకీల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

### దళిత హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్

పెగడపల్లి, ప్రభాతవార్త:



దళితుల అభివృద్ధికి ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల పెల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో డిహెచ్పిఎస్ జగిత్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశం ఆదివారం పెగడపల్లిలో డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు మణుగూరు హనుమంత్ అధ్యక్షతన నిర్వహించారు. డిహెచ్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళితులు ఆర్థికంగా ఎదగాలంటే ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించకుండా, రాష్ట్ర ప్రభుత్వం చూడాలని సబ్ ప్లాన్ నిధులను ఇతర అభివృద్ధి పనులకే కాకుండా స్వయం ఉపాధి పథకాలు సంక్షేమ పథకాలకు అందించి దళితుల అభివృద్ధికి దోహదపడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గత ప్రభుత్వం దళిత బందును దళితులకు పది లక్షలు ఇస్తే ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ దళితులకు అంబేద్కర్ అభయస్తం కింద రూ .12 లక్షలు ఇస్తామని ఇంతవరకు దాని గురించే మాట్లాడడం లేదని ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకుని అంబేద్కర్ అభయ హస్తం కింద రూ .12 లక్షలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్సీ ఎస్టీలకు నిధులు కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్మణ్ డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ , జిల్లా అధ్యక్షులు మణుగూరు హనుమంత్ , జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, జిల్లా సహాయ కార్యదర్శి రామిల్ల రాంబాబు, జిల్లా సహాయ కార్యదర్శి మంథని రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరుగురాల శ్రీనివాస్, గంగ నరసయ్య, మంతెన స్వామి, సుంకే ప్రకాష్, ఆత్మకూరు రాజేష్ ,బొమ్మల స్వామి ,కుంటాల లచ్చయ్య , కొత్తూరు నరసయ్య, మల్లారపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

ఎండపల్లి ప్రభాతవార్త:

మండలంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, మండలంలోని రాజారాంపల్లిలో పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో తెలంగాణ ఆర్య వైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా, వివిధ మండలాల ఆర్యవైశ్య సోదరుల సమక్షంలో , పొట్టి శ్రీరాములు చేసిన సేవలను, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన త్యాగాలను గుర్తు చేసుకొని ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరును అలాగే కొనసాగించాలని వారి సేవలకు చిరస్మరణీయంగా ఉండాలని కొనియాడారు. అనంతరం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోరాయించు సదాశివ్ సతీష్ ఉమాకర్ వెంకన్న నాగరాజు వెంకటరమణ భాస్కర్ ప్రభాకర్ సంతోష్ రమేష్ రవి కిరణ్ శ్రీనివాస్ డాక్టర్ రామన్న లక్ష్మణ్, సతీష్ రమేష్ తదితరులు

# తెలంగాణను కాంగ్రెస్ శ్రీలంకగా మారుస్తుంది

**- రాష్ట్రంలో అరాచక అవినీతి పాలన కొనసాగుతుంది**

**- రాబోయేది బిజెపి ప్రభుత్వం**

**-డబల్ ఇంజన్ సర్కార్ తోనే తెలంగాణ అభివృద్ధి**

**- కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:





తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీలంకగా మారుస్తుందని కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన కొనసాగుతుందన్నారు. ఆదివారం జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆత్మీయ సమ్మేళనం, కార్యకర్తల ముఖ్య సమావేశంలో కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి కరీంనగర్ ఎంపీ మాట్లాడుతూ సిరిసిల్ల కార్యకర్తలు పోరాట యోధులు బీఆర్ఎస్ పాలనలో యువరాజు సిరిసిల్లకు వస్తుంటే అడుగడుగునా అడ్డుకుని ప్రజా వ్యతిరేక పాలనపై పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. ఆ భయానికే యువరాజు తాను వచ్చే ముందు బీజేపీ కార్యకర్తలను ముందస్తు అరెస్ట్ లు చేసి జైలుకు పంపేటోడు అయినా తెగించి కొట్లాడిన చరిత్ర బీజేపీ సిరిసిల్ల కార్యకర్తలదే అన్నారు. అధికారం ఉందని అరాచకాలు చేసే సంస్కృతి బీజేపీకి లేదన్నారు. నేను హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న. ఎక్కడైనా అరాచకంగా, అమర్యాదగా వ్యవహరించిన దాఖలాలున్నాయా అన్నారు . మనకు అధికారం శాశ్వతం కాదు ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోయి వారి సమస్యలను పరిష్కరించడమే మన బాధ్యత అన్నారు. సిరిసిల్ల పార్టీ నాయకులను నేను చెబుతున్నా గతంలో ఏం జరిగిందో వదిలేయండి. గతం గత క్రమశిక్షణతో వ్యవహరించాలి. కలిసిమెలిసి ఉండాలి. అట్లా కాకుండా అసమ్మతి రాజకీయాలు చేస్తే కన్న తల్లికి ద్రోహం చేసినట్లే. వాటిని ఇకపై ఉపేక్షి చే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో బీజేపీకి మంచి వాతావరణం ఉందని తెలిపారు. నేనే గొప్ప అని అనుకోవద్దు. బండి సంజయ్ లేకపోయినా పార్టీ నడుస్తది. బీజేపీ అండ లేకపోతే బండి సంజయ్ ను కూడా కుక్కలు కూడా దేకవనే సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు గెలిపించాల్సిన బాధ్యత మాది అన్న ధోరణిలో పని చేయాలన్నారు. సెస్, ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల్లో ఎట్లా ఫైట్ చేసింది మీకు తెలుసు అన్నారు. సెస్ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే భయపెట్టించి బెదిరించి బిఆర్ఎస్ గెలిచినట్లు అరాచకాలు చేసిన చరిత్ర బి ఆర్ ఎస్ దే అని అన్నారు. ఎవరెన్ని చేసినా ప్రజలు బిజెపి వైపే ఉన్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ గెలుస్తుంది అన్నారు. 15 నెలల్లోనే లక్షన్నర కోట్లు అప్పుచేసి ప్రజలపై భారం మోపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.

జీతాలివ్వడానికి, ప్రజలకిచ్చిన హామీలను పరిష్కరించడానికి పైసల్లేవంటున్నారు. కానీ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని తబ్లిగీ జమాతే వంటి సమావేశాలు నిర్వహిస్తోంది అన్నారు. 6 గ్యారంటీలను నెరవేరిస్తే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందన్నారు . రైతు భరోసా, రుణమాఫీ పైసలన్నీ ఇస్తేనే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలకు రూ. 2500 ఇస్తేనే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. అవినీతిరహిత పాలన చేస్తే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. అట్లాకాకుండా అవినీతి, అరాచక పాలన చేస్తూ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బ్రాండ్ ఇమేజ్ పేరుతో లేనిపోని కార్యక్రమాలు నిర్వహిస్తే ఏ విధంగా ఇమేజ్ పెరుగుతుందో అన్నారు . అప్పులు తీర్చడానికి భూములను అమ్మేసుకుంటూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాలను వేలం చేసి భావితరాలకు భూమి లేకుండా చేస్తుందన్నారు . కాంట్రాక్టర్ల నుండి 20!! కమిషన్లను తీసుకుంటుందని అన్నారు. కులగణన పేరుతో తెలంగాణ ప్రజల ఆస్తిపాస్తుల వివరాలను ప్రభుత్వం సేకరిస్తూ రహస్య సమాచారమంతా అందజేస్తే ఆ డేటాను అధ్యయనం పేరుతో అర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టారన్నారు. అర్బన్ నక్సల్స్ చేతిలో మన డేటా పెడితే తెలంగాణ ప్రజల ఆస్తిపాస్తులు భద్రంగా ఉంటాయా దోపిడీకి గురవుతాయా ఆలోచించాలన్నారు . ఇప్పటికే విద్యా కమిషన్ పేరుతో అర్బన్ నక్సల్స్ చేతిలో విద్యా వ్యవస్థను పెట్టి హింసను సృష్టించి తుపాకీ రాజ్యం చేయాలనుకుంటోంది అన్నారు. తెలంగాణకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులు ఇస్తుందన్నారు . గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం నయాపైసా ఇస్తలే తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందని ఎదురుదాడి చేస్తుంది అన్నారు . అన్నీ మేమే ఇస్తే ఇగ మీరెందుకు తప్పుకోండి డబుల్ ఇంజన్ సర్కార్ తో తెలంగాణను ఎట్లా అభివృద్ధి చేస్తామో చేతల్లో చూపిస్తామన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకటే రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయన్నారు. ఫోన్ ట్రాఫిక్, డ్రగ్ స్ , ఫార్ములా ఈ రేస్ , భూముల కుంభకోణం, కాళేశ్వరంతో సహా అన్ని స్కాముల్లో కేసీఆర్ కుటుంబం ఉందని తెలిసిన అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చే దమ్ము కెసిఆర్కు విచారణకు పిలిచే దమ్ము లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేసిన ఆశ్చర్యం లేదన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే కాంగ్రెస్ బిఆర్ఎస్ లెక్కలు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడంపై తీవ్రంగా ఖండించారు . పొట్టి శ్రీరాములు గొప్ప దేశభక్తుడు. దేశ స్వాతంత్రం కోసం అనేకసార్లు జైలుకు పోయిన నాయకుడు హరిజనులను ఆల యాల్లోకి ప్రవేశం కల్పించాలని ఉద్యమించి శాసనం చేసిన మహనీయుడు . అట్లాంటి నేత పేరును తొలగించి అవమానిస్తారా అని మండి పడ్డారు. ఈ సందర్భంగా సీఎంకు సవాల్ విసిరారు. ఆంధ్రా మూలాలున్నాయని పొట్టి శ్రీరాములు పేరు తొలగించారు. మరి ఆ మూలాలున్న ఎన్టీఆర్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి పేరిట అనేకం ఉన్నాయి. వారి పేర్లను కూడా తొలగిస్తారని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యుల వ్యతిరేక పార్టీ. దళిత వ్యతిరేక పార్టీ. పొట్టి శ్రీరాములు జయంతి ఈరోజు ఆయన గొప్పదేశభక్తుడు, స్వాతంత్ర్య సమరయోధుడు. హరిజనులకు దేవాలయాల్లో ప్రవేశం కల్పించాలని ఉద్యమించి శాసనం చేయించిన నాయకుడు అన్నారు. ఆంధ్ర రాష్ట్రం కోసమే కాదు దేశ స్వాతంత్ర సమరంలో పాల్గొని అనేకసార్లు జైలుకు పోయిన నాయకుడని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాములు లాంటి వాళ్లు నా వెంట 10 మంది ఉంటే చాలు దేశానికి ఎప్పుడో స్వాతంత్రం తెచ్చేవాడనని మహాత్మాగాంధీయే చెప్పారంటే ఆయన గొప్పతనం అర్థమవుతుంది అన్నారు. మద్రాస్ రాష్ట్రం నుండి ఆంధ్రను వేరు చేయాలని ఉద్యమించారే తప్ప ఏనాడూ తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. అట్లాంటి మహనీయుడి పేరును తొలగించి తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలనుకోవడం దుర్మార్గం చర్య అన్నారు . సురవరం పట్ల మాకు అభ్యంతరం లేదు, గొప్ప వ్యక్తే. మంచి రచయిత. తెలుగు భాష ఉద్ధరణ కోసం పాటుపడ్డారు అన్నారు. ఇయాళ ఆయన బతికుంటే సీఎం చేసిన పనికి బాధపడే వారన్నారు . ఆర్యవైశ్య సమాజమంతా ఆగ్రహంతో ఉందన్నారు . హిందూ సమాజ మంతా ఆలోచించాలన్నారు . ఈ దేశం కోసం పోరాటాలు చేసిన వాళ్లను, త్యాగాలు చేసిన వాళ్లను స్మరించుకోవడం, వారి విగ్రహాలు పెట్టి గౌరవించుకోవడం మన సంస్కారం అన్నారు. వారి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి రాబోయే తరానికి స్ఫూర్తిగా నిలపాలన్నారు. అట్లా కాకుండా అవకాశవాద రాజకీయాలు చేస్తూ మహనీయులను అవమానించడం ఏమాత్రం సరికాదు అన్నారు. ఈ సమావేశంలో మహిళ మోర్చా అధ్యక్షురాలు అన్నపూర్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర మహేష్, చెన్నమనేని వికాస్ రావు, అల్లాడి రమేష్, రాష్ట్ర నాయకులు హనుమంతు, మట్ట వెంకటేశ్వర రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, రాజిరెడ్డి, శ్రీకాంత్, శేఖర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గంలో
## చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం

**- రైతన్నల పంట పొలాలను ఏండనివ్వం**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామాలకు చివరి ఆయకట్టు వరకు పంట పొలాలకు నీరు అందిస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావు అన్నారు. ఆదివారం చొప్పదండి మండల మీదుగా ఉన్న రేవేల్లె కెనాల్ ను ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి సందర్శించి నియోజకవర్గానికి నీరందించడానికి కెనాల్ నీటిని పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు రైతుల పంట పొలాలకు నిక్కచ్చిగా సాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కెనాల్ నీటి పారుదలకు సంబంధించిన లాగ్ పుస్తకాలను పరిశీలించి నీటి పారుదల శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వేంకటేశ్వరుడి
## తెప్పోత్సవం, డోలోత్సవం

**-కోనేరులో భక్తుల రద్దీ స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్**

ధర్మపురి ప్రభాతవార్త:





ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బ్రహ్మ పుష్కరిణి ( కోనేరు )లో ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి తెప్పోత్సవ, డోలోత్సవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పాటు అనుబంధ ఆలయాల్లో అర్చ కులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను పల్లకిపై ఆశీనులను చేసి పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం దేవాలయం నుండి మంగళ వాయిద్యాలతో దేవాలయం నుండి బ్రహ్మ పుష్కరిణి ( కోనేరు) వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. తదుపరి తెప్పోత్సవంలో భాగంగా స్వామివారు కోనేరులో ఐదు ప్రదక్షిణలు చేయగా భక్తులు స్వామివారి వెంట ప్రదక్షిణలు చేస్తూ దర్శించుకున్నారు. అనంతరం డోలోత్సవంలో భాగంగా స్వామివారిని కోనేరులో గల మంటపం పైకి తీసుకువెళ్లి మంటపంలో ఏర్పాటు చేసిన ఊయలపై ఆశీనులను చేశారు. అర్చకులు మరోసారి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తిరిగి మంటపం పైన ఉన్న స్వామివారిని దర్శించుకున్నారు. ప్రభుత్వ విప్ , ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం నుండి రాత్రి వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ క్రికెట్ ప్రారంభించిన
## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణ ధరూర్ క్యాంపు అంతర్గం రోడ్డులో అమీగోస్ బాక్స్ క్రికెట్ ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు



# పారమితలో వార్షికోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో "విరంచి" అనే పేరుతో వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాద రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విధ్యార్థులు చేసిన తెలంగాణ జానపదాలు, రైతులు, సైనికుల యొక్క గొప్పతనాన్ని వివరించే నృత్య ప్రదర్శన, శివ తాండవ ప్రదర్శన, సర్కస్ నాట్య ప్రదర్శన, పుష్ప నాట్య ప్రదర్శన, పరమానందయ్య శిష్యుల నాటక ప్రదర్శనల వంటి సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రస్తుత ప్రపంచానికి పోటీ పడుతూ, అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకుంటూ వారిలో ఉన్న సృజనాత్మకత నైపుణ్యంతో చేసిన ప్రదర్శనలు, ధారాళంగా మాట్లాడిన వైనం, చిన్నారుల ఆత్మ స్థైర్యం అందరినీ మంత్ర ముగ్ధులను చేశాయి. ప్రసాద రావు మాట్లాడుతూ విద్యార్థులు కాలంతో పోటీ పడుతూ, సాంస్కృతిక, నైతిక విలువలను పెంపొందించుకుంటూ, ప్రస్తుత సమాజాన్ని అర్థం చేసుకొంటూ, మారుతున్న టెక్నాలజిని విద్యా విషయాలకు అనుసంధానించుకుంటూ, ఎలాంటి సందేహాలకు తావు ఇవ్వకుండా మున్ముందుకు వెళ్లాలాన్నారు. విద్యార్థుల కృషిని అభినందించి అన్ని రంగాలలో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ వార్షికోత్సవ వేడుకలు విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను, సృజనాత్మకతను, సాంస్కృతిక నైపుణ్యాలను పెంపొందించేలా చేస్తుంది అంటూ చిన్నారులను ఆశీర్వదించారు. పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, టి. యస్వి. రమణ, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు ప్రధానోపాధ్యాయుడు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, శ్రీకర్, శర్మిష్ట, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# ఆలయాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ప్రణవ్

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని వల్భాపూర్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి, అదే విధంగా మండలంలోని మామిడాలపల్లి లో శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి ఆలయం నిర్మించి సంవత్సరం పూర్తి చేసుకొన్న సందర్భంగా ఆదివారం ప్రథమ వార్షికోత్సవం వేడుకలు నిర్వహించగా దీనికి హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరు కాగా అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఆయన తో ప్రత్యేక పూజలు చేయించారు. ఇదిలా ఉండగా మండలంలోని చల్లూరు గ్రామంలోని వేణు గోపాల స్వామి ఉత్సావాలకు హాజరయ్యారు.

**-- పలు శుభ కార్యాలయాలకు హాజరు...**

వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకతో పాటు కర్ణవేదన కార్యక్రమానికి హాజరయ్యారు.

**-- ఇఫ్తార్ విందుకు హాజరు...**

వీణవంక మండల కేంద్రంలో ముస్లిం సోదరులతో పాటు మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కు హుజురాబాద్ నియోజక ఇంచార్జి ప్రణవ్ హాజరు కాగా ముస్లిం సోదరులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, మాజీ విండో చైర్మెన్ గంగాడి తిరుపతి రెడ్డి, అతిథి బిల్డర్ రాకేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, నాయకులు గెల్లు శ్రీనివాస్, పంజాల సతీష్, గణేష్ రెడ్డి, పోతరవేన సతీష్, మద్దుల ప్రశాంత్, మండల గట్టయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.





# కార్మికులకు, అధికారులకు అభినందనలు తెలిపిన ఎఐటియుసి నాయకులు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె ఓసిపి 5లో 20242025 ఆర్థిక సంవత్సరంలో యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 36 లక్షల టన్నులను 15 రోజుల ముందుగానే సాధించిన సందర్భంగా ప్రాజెక్ట్ లో పని చేస్తున్న పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులకు, అధికారులకు,!! సూపర్వైజర్లకు గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) పక్షాన యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి!! మడ్డి ఎల్లా గౌడ్,!! కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, ఓసిపి 5 ఫిట్ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఆర్జీ 1 జిఎం లలిత్ కుమార్, ఓసిపి 5 ప్రాజెక్టు ఆఫీసర్ చంద్రశేఖర్, ఎస్ఓఎం రమేష్ బాబు, గని మేనేజర్ అనిల్ గబాలేలకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా 15 రోజుల ముందుగానే యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన ఓసిపి 5 కార్మికులకు ప్రత్యేక బహుమతి ఇచ్చే విధంగా యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# అపూర్వం ఆత్మీయ సమ్మేళనం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం నర్సింగాపూర్ గ్రామ హైస్కూల్ లో ఆదివారం




పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2000 బ్యాచ్ కి చెందిన టెన్త్ క్లాస్ విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గత స్మృతులను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నక్క శివ, ప్రసాద్, చెంచు ఎల్లారెడ్డి, కూస రాజేందర్, అంజిరెడ్డి, వేణు, సురేష్, బుర్ర సతీష్, తిరుపతి తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల దిష్టి బొమ్మ దగ్ధం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం అసెంబ్లీ స్పీకర్ ను అవమాన పరిచిమందున ఆదివారం బిఆర్ఎస్ ఎమ్మెలే లు తారక రామారావు, జగదీశ్వర రెడ్డిల ను దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, మాజీ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి తో పాటు వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 25న ఉచిత కంటి వైద్య శిబిరం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ఈ నెల 25న రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ సంజయ్ నగర్ లో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎఫ్ఓ మధ్యప్రదేశ్ పరికిపండ్ల నరహరి తెలిపారు. 11వ డివిజన్ సంజయ్ నగర్ లో ఆలయ ఫౌండేషన్ నాయకులు లంక సురేష్ గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్య, వైద్య, ఉపాధి, రక్తదాన శిబిరాలు, కంటి వైద్య శిబిరాలు ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 25న జరిగే కంటి వైద్య శిబిరాన్ని ఈ ప్రాంత ప్రజలు, సంజయ్ నగర్, జ్యోతి నగర్, కృష్ణ నగర్, భగత్ సింగ్ నగర్, 5వ ఇంక్లయిన్ వరకు ఉన్న డివిజన్ ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ ఇన్ఛార్జి పరికిపండ్ల రామన్న, సిఈఓ తీట్ల రమేష్ బాబు, అడిషనల్ సిఈఓ రాజేందర్, కీర్తి నాగార్జున, ఆలయ ఫౌండేషన్ సభ్యులు లంక నరేష్, శంకర్, సాగర్, మనోహర్, వేణు, కన్నా, బస్తీ పెద్దలు గడ్డం రాంచందర్, లంక రాయమల్లు, సమ్మయ్య, ఆశాలు, అంకూస్, మహిళలు లక్షి ్మ, మల్లక, మానస, లత, పూలమ్మ తదితరులున్నారు.

# అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ నేతల నిరసన..

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద కు కాంగ్రెస్ నాయకుచేరుకొని సవాల్ విసిరి చర్చకు వచ్చామంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతల తీరుపై నిరసన వ్యక్తం చేసి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల నరసింగం, కంసాల మల్లేశం, గుగ్గిల శ్రీకాంత్, మునిగల రాజు, బైరినేని రాము, మచ్చ శ్రీనివాస్, జూపల్లి రాజేశ్వరరావు, మందాటి తిరుపతి యాదవ్, చుక్క శేఖర్, పొన్నాల పరశురాములు, బాలసాని శ్రీనివాస్, ఆరెపల్లి బాలు, కటకం రాజ, గుగ్గిల భరత్, పొన్నం లక్ష ్మణ్, రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

